AADOID_259

1939.

పరాధీనులు

1970

YEAR OF PUBLICATION 1939-70

NAME OF AUTHOR/BOOK పరాధీనులు

LANGUAGE తెలుగు

PAGES 44

SERIAL NO





పరాధీనులు

ముసుగులోని నిజస్వరూపమును నిజాన్ని
కొరవడనీయకుండా నిర్మలమనస్కులైనవి.

పరాధీ



C1

తిక్కవరపు పట్టాభిరామరెడ్డి

20-బి, సెంట్ మార్క్స్ రోడ్డు,

బెంగుళూరు - 1.

○

—1919 ఫిబ్రవరి 19 న నెల్లూరులో జననం (తండ్రి: తిక్కవరపు రామరెడ్డి, తల్లి: స్వర్గీయ సుదర్శనమ్మ).

—చదువుసంధ్యలు: నెల్లూరు వి. ఆర్. హైస్కూలు (1933 దాకా); మదరాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఇంటర్మీడియెట్ (1933-35); శాంతినికేతన్‌లో బి. ఏ.—లెక్కలు, ఇంగ్లీషు, ఆర్థికశాస్త్రం—గురుదేవ్ ఠాకూర్ విద్యార్థి (1935-37); కలకత్తా విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. ఒక ఏడాది (1937-38); న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎం. ఏ.—ఇంగ్లీషు సారస్వతం (1940-43). మ్యూజియం ఆఫ్ మాడరన్ ఆర్ట్‌లో 'కోర్స్ ఇన్ మోషన్‌పిక్చర్ అప్రీసియేషన్'. అమెరికాలో ఉండగా, దాని మిత్రరాజ్యమైన బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఇండియా స్వాతంత్ర్యపోరాటం సల్పుతున్నందున, నిర్బంధసైనికవిధానాన్ని తిరస్కరించారు.

—శ్రీమతి స్నేహలత పావెల్ ని (తల్లి బెంగాలీ, తండ్రి తమిళుడు) వివాహం చేసుకొన్నారు. ఇద్దరు సంతానం, అమ్మాయి నందన ఇషబిలియా, అబ్బాయి కోనార్క్ మనోహర్.

—ముద్రిత రచనలు: 20 వ ఏట, 'ఫిడేలు రాగాల డజన్' (1939). నీలగిరి నీలిమలు (1950). అముద్రితాలు: కయిత నా దయిత, పఠాభి పన్‌చాంగం.

—సొంతంగా మొదటిసారి దర్శకత్వం వహించి నిర్మించిన కన్నడ సినిమా 'సంస్కార' 1970 లో ఉత్తమచిత్రంగా రాష్ట్రపతి స్వర్ణపతకం (ఫాల్కే అవార్డు), లొకార్నో చలనచిత్రోత్సవంలో కంచుపతకం, మన్‌హైమ్ చలనచిత్రోత్సవంలో కేతలిక్, ప్రొటెస్టెంట్ జ్యూరీ అవార్డులు గెల్చుకొన్న చిత్రం.

—పోషలిస్టు నాయకుడు స్వర్గీయ డాక్టర్ రామమనోహర్ లోహియా సన్నిహిత అనుచరులు. హాబీ: గణితశాస్త్రం.

AADO1D259

పిడేలు రాగాల డజన్

పరాభి

వరమాన సమాజము
టౌన్ హాల్, ట్రంకురోడ్డు,
నెల్లూరు - 1.

వెల: రు. 3-25 పై.
మేలుప్రతి: రు. 4-25 పై.

2 C 3103 A

FIDELU RAGALA DOZEN

First Published 1939 July—August
Reprinted with critical remarks 1973 January

Price : Rs. 3-25 (Finer edition ; Rs. 4-25.)

PROGRESSIVE UNION,
(Vardhamana Samajam)
Town Hall, Trunk Road,
NELLORE-1. (A.P.)

Cover design : M. Reddeppa Nayudu

Printers :
FREEDOM PRESS,
138-A, T. H. Road,
MADRAS - 21.

ప్రకాశకుల మాట

అరవై అయిదేళ్లుగా ఒక గ్రంథాలయాన్ని నిర్వహిస్తూ, కవిపండితసభలు జయంతులు జరుపుతూ సవ్వడిలేని సారస్వత సేవ చేస్తున్న నెల్లూరు వర్ధమాన సమాజం ఈ దశాబ్దిలో వెలువరించిన ప్రచురణలలో—ఇంచుమించు 33 ఏళ్ల తర్వాత పునర్ముద్రణ పొందుతున్న ఈ 'ఫిడేలు రాగాల డజన్' మూడవది. [మొదటిది : Speeches and Essays of Dr. C.R. Reddy (1970). రెండవది ; వేమన - పాశ్చాత్యులు—మరుపూరు కోదండరామరెడ్డి తెలుగుసేత (1971).]

దీనిని పునర్ముద్రించడానికి దయతో మాకు అనుమతిచ్చిన శ్రీ 'పతాభి'కి మా కృతజ్ఞతలు. ఈ ప్రచురణ ఈ రూపంలో వెలువడడానికి ప్రధాన ప్రేరకులు, కారకులు మా సమాజ పూర్వ కార్యదర్శి బం. గో. రె. ఇక ఇందులో మాకు తోడ్పడ్డవారు ఎందరో ఉన్నారు. శ్రీ ఎన్. ఎస్. కృష్ణమూర్తి తయారుచేసిన పాత సాహిత్య పత్రికల వ్యాససూచి (index) సవిమర్శక ప్రస్తావనలను క్రోడీకరించడానికి 'రెడీ రెకనర్' మాదిరిగా తోడ్పడింది. మిత్రులు కె. వి. రమణారెడ్డి, డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, శ్రీమతి టి. కృష్ణాబాయి, చలసాని ప్రసాద్ తమ శక్తివంచనలేకుండా సాయపడ్డారు. అర్థభరితమైన ముఖపత్రరచన చేసిన చిత్రకారులు శ్రీ యం. రెడ్డెప్ప నాయుడు—వీ రందరికి మా సమాజ పక్షంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

నెల్లూరు,
15-12-72.

—గోపి,
కార్యదర్శి.

అనుక్రమణిక

★

o Thirty four years ago :

T. Pattabhi Rama Reddy

o పకపకలు, వెకవెకలు

చలం, బెజవాడ రామచంద్రారెడ్డి, కవికోకిల,
ఐర్రా వెంకటసుబ్రహ్మణ్యం, నోరి నరసింహశాస్త్రి,
శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, సి. నారాయణరెడ్డి,
కురుగంటి సీతారామయ్య, కె. వి. రమణారెడ్డి,
ఆరుద్ర, త్రిపురనేని, విశ్వనాథ సత్యనారాయణ,
విశ్వం, శ్రీశ్రీ ప్రభృతుల సవిమర్శక ప్రస్తావనలు.

o ఇంట్రో : శ్రీ శ్రీ

o ఫిడేలు రాగాల డజన్

THIRTY FOUR YEARS AGO

It is quite a strange feeling to knock on the innermost doors of memory and be confronted with yourself just before the time these poems were written. I had a surfeit of lyrical poetry of Gurudev Tagore in the romantic atmosphere of Santiniketan for nearly two years. I joined the Calcutta University for my Literature M.A. and took up residence in the dingy rooms of lower Chitpur road in Calcutta. The din, the squalor and the human misery shocked me to the core. The mad commercial activity of the city and the loathsome brothels of Chitpur road where innocence was exploited by avarice, disturbed me greatly. Besides this, the gathering war clouds in Europe completely shattered the misty moonlight influence of Tagore. It was the year 1938.

As I lay on my bed and looked through the window, I saw the full moon surreptitiously peering through the smoke filled sky. All the thousand metaphors I had read in the Bhava Kavitvam, in Prabandhams and in Tagore's songs, suddenly lost all their meaning. It was at that moment I found the point of view, rather the angle of attack which later formed the basis of this book. I remember, I distinctly felt sick inside me. My heart was indeed an Asantiniketan. I could no longer continue my studies at the University.

I returned to Nellore.

I reluctantly entered my family business of Mica export at Gudur. I used to travel often between Madras and Nellore. Business life least interested me, though the prospect of going to the U.S.A. tempted me to stick to it.

I used to meet Sri Sri and Mallavarapu Visweswara Rao whenever I went to Madras. It is at this time that I wrote 'Ragala Dozen'. With the basic experience of Calcutta, providing my viewpoint, I indented on my observations in Madras and Nellore to cull the material necessary for my first book of poems.

The authors who influenced me most were Sri Sri and Chalam. I read and re-read the prose poems of Walt Whitman. Oscar Wilde's 'Ballad of Reading jail' haunted me constantly. The writings of Freud interested me a great deal. Above all the negative influence of Tagore, had a great deal to do with the pattern I envisaged for my book. I consciously tried to break away from his imagery Another person who made a powerful impression on me was Albert Einstein, both as a man and as a mathematician. I was amazed by his daringly original thinking in propounding his theory of relativity.

Earlier while in Santiniketan, I experimented a great deal with End Rhymes. I was in search of a New Sound. Tagore had discarded the Sanskrit metres and successfully tried various types of metres with end rhymes in Bengali. But this was a singularly difficult task in Telugu because with most of the words ending in డు, ము, వులు (du, mu, vu lu), practically every word rhymed with the other. However I am glad, the experiments I did, did bear fruit; as a considerable body of end rhyme poetry has now come to pass. Of course the end rhymes were not meant to be an end in themselves It was more a way of trying to change the content as well.

But, for this book and for the agitated feelings I had, which I wished to convey, I felt I had to find new weapons. I wanted the readers of these poems to sit up

and take note. I was prepared for even abuse. Abuse would have served my purpose admirably. It is apathy that kills. Only out of friction can progress be achieved. This also explains why I wrote all the poems in first person singular. Buffoonery, egoism and sex were all part of my arsenal.

I had to find a rhythm that reflected the beat of the city with its cacophony of street noises mingled with human anguish. This ruled out the traditional prosody and even the native metres of Geya Kavitvam. There is an aspect of prosody which is its incantatory effect. Verse however revolutionary, lulls one to a sense of well being and satisfaction.

The chaos of the external world could not brook a proper grammar. Debunking of established values was essential before a new order could be built. I wanted to peer behind the smug mask that society wears. All these thoughts, though not explicitly as I mention, were within me when I composed these poems.

If my poems had succeeded in any small way in making some people at least realise the shackles which the society is fettered with, I would consider my effort to have been worthwhile.

I thank the Nellore Progressive Union, on whose steps I spent many a truant school hour, in bringing out this new edition of my book and including criticisms for and against it. This certainly pleases me enormously.

I thank also my friend B. Gopal Reddy (Bamgorey) but for whose enthusiasm and tireless effort, this edition would not have been possible.

— T. PATTABHI RAMA REDDY

Bangalore,
Dec. 5, 1972.

VIII

పకపకలు, వెక వెకలు

•

ఈ పొడుగాటి పాటల్లో నాకు
చిత్ర చిత్రాలు ఐనట్టి
భావాలు ఎన్నో
వాడి అయినట్టి కొనగోళ్ళతోడ
చురుకుమనునట్లు పెట్టిన
చక్కిలిగింత షోకు. ఏమనను !....
తెలుగుదేశాన ఈ రాగాలడజను
డజను దెబ్బలుగా
అరడజన్ పూలుగాను
వేయి కన్నీటిచుక్కలు వేడిగాను
నూరు వెక్కిరింపుల నాలికల్
జాచినట్లు
దిక్కుదిక్కుల పకపకల్
వెకవెకల్ పగిలి
చెవుల ఘోషించి
కలవరపరచగలవు....

—చలం.

•

రాగాల డజన్ కాదు,
దీన్ని రోగాల డజన్ అనాలి.

—బెజవాడ రామచంద్రారెడ్డి.

•

కవికోకిల దువ్వూరి రామిరెడ్డి

....శ్రీశ్రీగారు కూడ వారు ఉద్దేశించిన నవకవుల పక్షమున మరొక Manifesto ప్రకటించినారు. ఇది ఈ 'ఫిడేలు రాగాల డజన్'కు Introగా ఉన్నది. Intro అంటే introduction; ఈ రాగాల డజన్ అనునది ఛందోబద్దము కాని పద్యముల సంపుటి. దీనిని రచించినకవి మా వాడె....

శ్రీశ్రీగారు ఉద్దేశించిన నవకవులు ఒకరిద్దరుతప్ప శ్రీశ్రీగారితో సహా నాకు మిత్రులు. వారి సౌజన్యముపైన నాకు నమ్మకము కలదు. ఒకవేళ వారు "వచనపద్యాలనే దుడ్డుకర్రలతో పద్యాల నడుములు విరగదంతాము" అని నిరాఘాటముగా చాటినప్పటికిని వారిలో ఎవ్వరిలోను ఇటువంటి గడుసుదనము నాకు కనిపించలేదు. అందుచేత అభిప్రాయభేదములు నాగరకుల స్నేహమునకు భంగము కలిగించవని నా నమ్మకము....

శ్రీ శ్రీ గారి intro లో ప్రతివాక్యము విమర్శకు పాత్రమగునంతటి బలహీనముగా నాకు గోచరించినది. ఒక అక్షరమునకు లక్ష అర్థములుండిన కవులకు ఏమీ యిబ్బందిలేదు. ఒక మాటకు పది పర్యాయపదము లుండిన ఏమీ చిక్కులేదు. అవి అన్నియు వాడుకలో రూఢియైనవి కావు. నానార్థ రత్నమాలను ముందుపెట్టుకొని ఏ కవీ కవిత్వము వ్రాయడు. పూర్వము శ్లేష కావ్యములు వ్రాయుదినములలో అట్టి నిఘంటువులు ఉపయోగపడియుండవచ్చును. ఇప్పుడెవ్వరు శ్లేషకావ్యములు ద్వ్యర్థికావ్యములు వ్రాయుటలేదు. ఆ ప్రస్తావనయే అనవసరము.

నిఘంటువులో ఉన్నదన్నమాత్రమున కవి ఆ పదమును గ్రహింపడు. కవి గ్రహించు పదము శ్రవణ సుభగముగను తనభావము ప్రకటించునదిగను ఉండును. కావుననే తిక్కన "కావ్యంబు సరసులైన కవుల చెవులకు నెక్కినగాని నమ్మ డెందు పరిణతిగల్గు కవీశ్వరుండు" అని చెప్పెను. దీనిలో శబ్దసారళ్యము సౌకుమార్యము ధ్వనించుచున్నని. చెవికికూడ ప్రాథాన్యము. పింగళి సూరన "పొసగ ముత్తెపుసరుల్ పోహళించిన లీల దమలోన దొరయు శబ్దములు గూర్చి" అని word harmony సూచించినాడు. నానార్థనిఘంటువు లుండినందువలన, ఆంధ్రమహాభారతము భాగవతము మున్నగు గొప్ప గ్రంథములను రచించిన పూర్వకవులకుగాని నేటి కవులకుగాని ఏలాటి యిబ్బంది కలుగుటలేదు. నవకవులకు మాత్రము ఈ బాధ యెందుకు కలుగవలయును ?

ఒకవేళ నవకవులు నానార్థరత్నమాలాది నిఘంటువులు మునిసిపాలిటీవారి చెత్తదిబ్బల స్టోరు అని అనుకొనుపక్షమున ఆ చెత్తదిబ్బలు మనము నడుచు రాజమార్గమున లేవు. వానిని వెదకుకొని పోవువారికే కనపడును. ఆ చెత్తదిబ్బల భారము ఏ కవియు మోయుటలేదు. అందులో నవకవులు తాము మోయుచున్నామనియు భరింపలేమనియు అనుకొందురేని అది వారి భ్రాంతి.

వాక్యమున కర్త కర్మ క్రియల అనుబంధానికి నవకవి విడాకులిస్తున్నాడు. ఒక క్రియ మాత్రం నిరంకుశంగా విహరిస్తే కొందరు కళ్లు పొడుచుకోవడం ఎందుకని శ్రీ శ్రీ గారి ప్రశ్న. చిన్నయసూరిగారి బాలవ్యాకరణాన్ని దండిస్తామని నవకవుల ప్రతిజ్ఞ. చిన్నయసూరిగారిని విమర్శించవలసిన భాగములు వేరే ఉన్నవి. అవి కర్త కర్మ క్రియలలో కాదు. ఆ పని వఱుల్లైన పండితులు పూర్వమే చేసియున్నారు.

మనుష్యులు అన్యోన్యము మాటలాడుకొనుటకు తమ భావములను వెల్లడి చేయుటకు భాష పుట్టినది. మనము వాక్యములతో మాటలాడుకొందుము. ఒకవాక్యమునకు కనీసము ఒక కర్త ఒక క్రియ ఉండుట అవసరము. ఈ నియమము అనుభవజన్యమైన అక్కర వలన పుట్టినది.

ఒకప్పుడు ఇద్దరు మనుష్యులు మాటలాడుకొనునప్పుడు ఒక క్రియనే ఉపయోగించ వచ్చును. "ఏం రా వస్తావా?" అంటే "వస్తున్నారా" అనవచ్చు. అప్పుడు కర్త తేలికగా ఊహించుకొనబడును. మూడవవానినిగురించి చెప్పునప్పుడు "వస్తాడురా" అని అంటే "ఎవడురా" అని రెండవవాడు ప్రశ్నించవలసియుండును. "రాముడురా" అని మరల వీడు జవాబు చెప్పవలసియుండును. ఇట్టి సంశయము, కాలహరణము, ఇబ్బంది తొలగించుటకే ఒక వాక్యమున ఒక కర్త ఒక క్రియ అవసరమని చెప్పిరి. ఈ నియమము మన భాషకే కాదు. అన్ని భాషలలో నున్నది....ఈ నియమమును బహిష్కరించి శ్రీ శ్రీ గారి కోరిక ప్రకారము ఒక్క క్రియకే యేకచ్ఛత్రాధిపత్యము కట్టిపెట్టినయెడల మనభాష మూగ చెవిటివారి భాషయగును. ఇది క్రొత్త ఆవిష్కరణము కాదు. ఒక గొప్ప సిద్ధియు కాదు.

కవులకు భాషను పొదుపుచేయు గుణమున్నది. కవి ఎన్ని తక్కువమాటలతో క్లిష్టాన్వయ దోషములేకుండ చెప్పగలడో అన్ని తక్కువ మాటలతో తనభావమును వెల్లడించును. అట్లు చేయ లేనియెడల కవిదే దోషము. ప్రకరణమును పట్టి కర్తనుగాని కర్మనుగాని ఊహించుకొనుట సులువైనయెడల వానిని పరిత్యజించును. "వచ్చెడువాడు ఫల్గుణు డవశ్యము గెల్తుమనంగరాదు" అని తిక్కన వ్రాసెను. గెల్తుము అను క్రియ కర్మను అపేక్షించుచున్నది. ఎవరిని గెల్తుము? పాండవు లను. తిక్కన పాండవులను అని వ్రాయలేదు. ప్రకరణమునుబట్టి ఊహించుకొనవచ్చును.

పూర్వము సిద్ధమైయుండినవి చక్కగ తెలుసుకొనకపోవుటచేత నవకవులకు ఇట్టివి అపూర్వసిద్ధులుగ తోచును. ఇంతయేల? శ్రీ శ్రీ గారు ఎంతవరకు తమ వాదమును ఆచరణలో పెట్టగలిగిరో తెలుసుకొనుటకు వారు రచించిన intro ను ఉదాహరణముగ తీసుకొనవచ్చును. వారు తమ వాదము ప్రకారము పీఠికయంతయు క్రియలతో నింపియుండిన ఇతరులు విమర్శింప వలసిన యవసరము ఉండియుండదు. ఏలయన ఆ భాష మనుష్యులకు అర్థము కాదు. శ్రీ శ్రీ గారుకూడ విభక్తి విశృంఖలముగా షికారు పోజాలనందుకు సంతోషము. విభక్తులులేని వాక్యము అన్యోన్య సంబంధములేని పదసమూహముగ తోచునేగాని భావము తెలుసుకొనుట దుర్లభము. తామే అనుసరింపలేని 'తియరీ'లను ఇతరులపై పారవేసి వారిని చికాకుపెట్టుట యెందుకా అని నా చింత. అయితే దీనికొక సమర్థనమున్నది. నవకవులు, తమ కవిత్వమునకు, తమకు ఏలాటి

సంబంధము లేదను నమ్మకముకలవారు కావున వారి 'తియరీ'లు ఒకవంక వారిరచనలు మరొక వంక నడువవచ్చును.

"కవులు స్వాతంత్ర్యదూతలు, స్వేచ్ఛాదాతలు"-నిజమే. నిరంకుశాః కవయః అనే పలుకు బడి పూర్వమునుండి వ్యాప్తిలో నున్నది. అయితే ఒక్క భేదము మాత్రము కనబడుచున్నది. పూర్వులది నియమబద్ధమైన స్వాతంత్ర్యము. మనవారిది అరాజకమైన విశృంఖలత్వము. కాళిదాసువంటి ప్రతిభాసంపన్నుడైన మహాకవికూడ "ప్రాంశు లభ్యే ఫలే లోభా దుద్బాహు రివ వామనః" అని అడకువచేత తన గొప్పతనమును తెలుపుకొనగా, ఒకటిన్నరపేజి చక్కగా వ్రాయ లేని మాబోటివారము దుడ్డుకర్రలెత్తుకొని బయలుదేరి నడుములు విరుగవస్తామనడము, అహం భావకవులమని కంచుగంట మ్రోగించడము - ఇదీ ఒక నావల్టీగానే కనపడుచున్నది. వారి సిద్ధు లను విమర్శింతుమేని మిగులునది అహంభావమే. తక్కినది అభావమే.

నవకవికి అనుకరణ అసహ్యమని వారన్నారు. అనుకరణము నిస్సారమని అంతరు ఒప్పుకొనతగినవిషయము. కాని వీరికి మనదేశపు కవులను అనుసరించడము అనుకరించడము అసహ్యము. పరదేశకవుల ననుకరించడము వరమార్థము. ఈ వచనపద్యములు Walt Whitman పద్యముల కనుకరణముకాదని యెవరు చెప్పగలరు.

ఛందస్సుల చండశాసనానికికూడా కాలం వెళ్లిపోయిందని శ్రీ శ్రీ గారు వ్రాసినారు. ఇది కేవలం భ్రాంతి. పదిసంవత్సరములకు పూర్వము భావకవి అని అనిపించుకొనుట ఒక గౌరవము. నాడు భావకవులమని యనుకొన్నవారుకూడ నేడు ఆ పేరు వహించుటకు సిగ్గుపడుచున్నారు. ఇప్పుడు ఆ నావెల్టీ పోయినది. అంతే యీ కవుల వచన పద్యాల నావెల్టీకూడ. తెలుగుజాతి పరా యిది కానంతవరకు, తెలుగువారిహృదయమున రసజ్ఞత నశించనంతవరకు, తెలుగువారి సాంఘిక జీవనప్రవాహమునకు గట్లుగా ఆంధ్రమహాభారతము భాగవతము రామాయణము జీవించి ఉండు నంతవరకు తెలుగుకవిత్వమునకు ఛందస్సునకు విరహము కలుగదు. ఎన్నిరాజ్యములు పుట్టి చచ్చినవి? ఎందరు రాజులు గతించినారు? ఎన్ని నాగరకతలతో మనకు సంబంధము కలిగినది? అయినప్పటికిని ఇప్పటివరకు తెలుగువారము తెలుగువారముగానే ఉన్నాము. భాగవతము చదివి నప్పుడు ఒడలు పులకరింపని ఆంధ్రు డుండడు. భారతము విని తలయూపని తెలుగువా డుండడు. ఇవి మన జాతీయసిద్ధులు. వీనిముందు తక్కిన నావెల్టీలు హనుమంతుని యెదుట కుప్పెగంతులు.

నారాయణబాబుగారు తాము రచించిన వచన పద్యములను ఒకతూరి వినిపించిరి. వాని యందు ఈ ఫిడేలు రాగాల డజన్‌లో వలెగాక, ఉన్నతములైన భావము లుండినవి. ఆయనకు ఏ పద్యమైనను చక్కగా చదువగలశక్తి కలదు. ఆ పద్యములందు ఒకదానితో నొకటి పొంది పొసగని లయాఖండములు (mosaic of rythm) వినిపించినవి. ఛందస్సును త్యజించితిమంటిరే వీనిలో లయాఖండములు గోచరించుటకు కారణమేమని యంటిని. వానిలో ద్విపదపాదములు, గీతపద్యముల తుంటలు కనబడినవి. ఇవి ఆకాంక్షితముగ పడినవని వారనిరి.

గుడిపాటి వెంకటచలంగారు రాగాలడజన్‌పై అభిప్రాయము ఒక వచనపద్యమున వ్రాసిరి. ఆ పద్యము చదివినప్పుడు, వీరు ఛందోబద్ధముగవచ్చు కవిత్వమును కేవలము నవత్వముకొరకు

అవయవ విచ్ఛేదము చేసియుందురని నా యూహకు తట్టినది. నా యూహ యథార్థము కాక పోవచ్చును. ఈ నిదర్శనములు గమనింపుడు :

"వేయి కన్నీటిచుక్కల వేడిగాను,
చెవుల ఘోషించి కలవరపరచ గలవు."

ఇవి రెండును పరిపూర్ణముగ తేటగీతి పాదములు.

"వాడి అయినట్టి కొనగోళ్లతోడ (నొక్కి)
చురుకుమనునట్లు పెట్టిన (షోకులాడి)"

మొదటిపాదమున 'నొక్కి' అనియు రెండవపాదమున 'షోకులాడి' అని చేర్చిన తేటగీతి పాదము లగును.

"నూరు పెక్కురింపుల నాలికల్ (గ వెలికి)
దిక్కుదిక్కుల పకపకల్ (తేజరిల్ల)"

ఈ పాదములలో మొదటిదానికి 'గ వెలికి' అనియు రెండవదానికి 'తేజరిల్ల' అని చేర్చిన తేటగీతి పాదము లగును.

వీరిహృదయములలో దేవుడు ప్రసాదించిన లయాశక్తి ఉన్నది. నవత్వముకొరకు సహజ శక్తిని అడగత్రొక్కి పరిపూర్ణమైన ఆకారమునందు అవయవములు భేదించి వీరు సాధించిన ఆ మహాప్రయోజనమేది? ఈ అపకారము వారికే కాదు, లోకమునకుకూడ. ఒక చిత్రమును యిరువయి తుంటలుగ కత్తిరించి చీట్లప్యాకీ కలిపినట్లుకలిపి మరల మేజాపై నెరిపిన ఒక అసంబద్ధమైన (dis-harmonius) చిత్రము కనబడును. ఈ విచిత్రసౌందర్యమేనా ఛందోవైకల్యము నందు వీరు ఆశించునది?

ఈ నవకవులు రచించు వచనపు తుంటలకు పద్యములని ఎట్లు పేరువచ్చినది? జామెట్రి వలన. ప్రోసుపేమాను లయిను ప్రకారము కత్తిరించి వివిధపరిమితులుగా తుంటలుచేసి, ఒకదాని క్రింద నొకటి అతికించిన ప్రోసు, పొయిట్రీగా మారును. ఇది జామెట్రికవిత్వము. ఈ కవిత్వమున, తిక్కన చెప్పినట్లు చెవి ప్రధానముకాదు, కన్ను ప్రధానము. ఇది తను భంగము వలన గద్యమూ కాదు, ఛందోవిరహితమైన నందున పద్యమూకాదు; త్రిశంకునివలె నడుమంతరమున వ్రేలాడుచు రెంటికిం జెడిన రేవడ యైనది.

ఎంతకాలమైనను తెలుగుకవిత్వమునకు ఆ వృత్తాలు ఆ సీసగీతపద్యముకేనా వేరేమీ గతి లేదాయని యందురేని, కలదని నేను మనవిచేయుచున్నాను. క్రొత్తఛందస్సులు ఆవిష్కరించు కొని కవిత్వము వ్రాయవచ్చును. అవి శ్రవణసుఖముగా నున్నయెడల నిలిచియుండును. ప్రస్తారము వలన ఎన్ని వృత్తములు పుట్టలేదు? అవి అన్నీ మనచెవికి రుచించుటలేదు. రుచించినవి మాత్రము నిలిచియున్నవి.

ఆడినదల్లా ఆటకాదు. పాడినదల్లా పాటకాదు. శిల్పమునకు సంయమనము (restraint) అవసరము. వీనియందు అటువంటిది కన్పించదు.

శ్రీ శ్రీ గారు నవకవులు సాధించిన మహాసిద్ధియని తెలుగుదేశమునకు శిఫారసు చేసిన ఈ ఫిడేలు రాగాల డజన్‌నుగురించి రెండుమాటలు. ఆ పుస్తకము చదివినప్పుడు నాకు కలిగిన భావమిది: యౌవనప్రాదుర్భావసమయమున కామోద్రిక్తుడయి "కామార్తాహి ప్రకృతి కృపణా చేతనా చేతనేషు" అను కాళిదాసు సూక్తికి ఉదాహరణప్రాయుడయి వలపు పస్తులతో నవసి మతి చెడిన యువకుని ఉన్మత్తప్రలాపములు (mad ravings) గా నాకు స్ఫురించినది. బుర్రా వెంకట సుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు ఒక్క cleverness ఉన్నంతనే కవిత్వము కాదు.

—"తెలుగుకవితలో క్రొత్తతెన్నులు"
(కవికోకిల గ్రంథావళి : వ్యాసములు-4.)

*

బుర్రా వెంకటసుబ్రహ్మణ్యం

'త్రివేణి' ఆంగ్లపత్రికలో బుర్రా వి. సుబ్రహ్మణ్యం సమీక్ష వ్యాసం :

This small volume of prose-poems is perhaps the cleverest thing in modern Telugu literature after *Kanyasulkam*: I mean, naturally, that it is the cleverest thing in modern Telugu literature after the clever side of *Kanyasulkam*, for, to be frank, *Kanyasulkam* is the most uneven piece of art that genius ever perpertrated. There are portions of *Kanyasulkam*, as the drama develops mechanically, which make one not just yawn but weep. The authentic voice of Gireesam disappears, and Madhuravani somersaults into maudlin sentimentality. In this unbelievable transmutation of the soul of a prostitute, *Kanyasulkam* descends to the level of dramas like *Chintamani* and *Vipranarayana*, so dear to the public of Mr. Sthanam Narasimharao. *Kanyasulkam* should have been, like *Kubla Khan*, an unfinished piece. That it happens to be a completed drama is a tragedy of some magnitude to Telugu letters, for it cannot be denied even by its most ardent admirers that the latter part of it is

> "Like some poor night-related guest
> That may not rudely be dismist;
> Yet hath outstayed his welcome while,
> And tells the jest without the smile".

Phidelu Raagala Dazan is all of a piece. It contains twelve poems each of which is a masterpiece of fine observation, felicity of expression and perfect execution. Whether the poet writes about the season of spring in the City of Madras,

"I have heard that the season of spring
has visited the City of Madras.
Where is this season of spring?
I do not hear the songs of birds.
I only hear the endless uproar of trams and buses.
Is it really the spring?

But, look.....
In letters that pierce the eye,
In front of Chellaram's shop
Is advertised
The Annual *Spring* Clearance.....
Surely, it must be that season of Spring".

Or, whether he compares the traffic policeman to a girl dancing the *Bharta Natya*, or moonlight in China Bazaar to *Badam-kheer*, he is always attempting to be clever, and nearly always succeeding. The majority of the poems deal with sophisticated life in Madras: with telephone calls which lead to taxi rides which do not end there. Prostitutes in half-dark recesses of their Mint Street homes, ladies in gold-bordered Mysore sarees, with hand-bags and high heeled shoes, and certain unfortunate Anglo-Indian girls "who, as consideration for a nine-annas' seat in a picture-house, yield their surface for the adventure of exploration,"—all flit accross the poems, whatever the title or the theme of the poem wherein they occur. There are rare places, just one or two, where the verses cease to be merely clever, and attain the serious dignity of poetry. But, generally speaking, cleverness is the only claim of these poems to be noticed. Like all modernist verse in other lands, at least in the first stages of rebellion, these verses too exhibit an anxiety to eschew all conventional metaphors, similes and poetic associations, in order to replace them by the material that modern life supplies. When T. S. Eliot discarded Wordsworth's description of a quiet evening sky as 'a nun, breathless with adoration', and talked in his turn of 'a patient etherised upon the table,' his merit lay, not so much in any immediate effectiveness of his own imagery as in his stern

refusal to trade in imagery which was outworn and which was ceasing to have any intrinsic emotional value in modern life. If poetry in the days of Mathew Arnold was, in Arnold's phrase, the *Criticism of Life*, modernist poetry in the early stages had no creative value of its own but had value only so far as it could be construed as a species of *Criticism of the poetry that just went before.* In England, for instance, this negative achievement was all that it could lay claim to, and was perhaps content to claim, for quite a long time. But when something more positive is sought and achieved, standardization begins : standardization of rhythm, standardization of rhyme-schemes, and even standardization of imagery. It is too early, therefore, to start hoping, with the slender evidence in hand of the verses here reviewed, that a new moment in Telugu Poetry is on the horizon, and that the illusory dawn heralded by Messrs. Krishna Sastry and Viswanatha Satyanarayana and men of their ilk has died out. It may even be that in the succeeding decades poetry must yield outright to prose. There is, however, a valient band of pioneers in young poets of real merit like Mr. Srirangam Srinivasa Rao and Mr. Mallavarapu Visweswara Rao struggling to do something different, but their hour has not yet struck. Meanwhile Mr. Pattabhi Rama Reddi may congratulate himself on his own peculiar significance in this context. But, before he can achieve anything really worth while, he must shed his cleverness.

—BURRA V. SUBRAHMANYAM,
(TRIVENI quarterly
July-Sep. 1940, pages 97-99).

•

నోరి నరసింహశాస్త్రి

ప్రత్యక్షశాస్త్రాలు మనము ఇంత వృద్ధిచేసినాము. మనకు పూర్వులకులేని కొత్తశక్తి ఉన్నది. కవిత్వములోనూ కళలలోనూమాత్రము ఎందుకు పూర్వులను ఒక్కసారిగా మించలేము? భూమిమీదనూ ఆకాశంమీదనూ పూర్వులు ఎగరలేనివేగముతో కుంటివాళ్లనుకూడా పరుగు లెత్తిస్తున్న మనము, మన కవిత్వముతోనూ కళలతోనూ పూర్వులకు సాధ్యముకానిరీతులతో వాళ్లకు తెలియనివేగముతో, ప్రజలహృదయాలను పరుగెత్తించలేమా? ప్రజల ఆత్మలను నూతనా

కాళవీధులలో విహారాలు చేయించలేమా? ప్రత్యక్షవిషయజ్ఞానము వృద్ధి ఐనట్లుగానే ఒక్క-సారిగా కవిత్వమూ, కళలూ ఎందుకు వృద్ధిచేయలేము? ఈవిధమైన ఆవేదన-కాక, 'అహంభావము' అనవచ్చును-నవ్యకవులను బాధిస్తున్నది. మన పఠాభి 'ఫిడేలు రాగాల డజను'లో అందుకనే, తాను 'అహంభావ కవిని' అని చెప్పుకున్నాడు. Ultra moderns అనే పదమును మనస్సులో ఉంచుకొని, వీరిని 'అతి నవ్యకవులు' అందామనుకున్నాను కాని ఆలోచించగా 'అహంభావ కవులు' అనేపదము ఎక్కువ సరసముగాను, సజీవముగాను ఉన్నదని అంగీకరించాను. కాని వారిని అపహసించుటకుమాత్రము కాదు....

ఫిడేలు దేశీయమైన జంత్రముకాదు, పాశ్చాత్యులది. ఫిడేలుమీద గాయకులు కర్ణాటక సంగీతముకూడా చక్కగా పలికిస్తున్నారు. దానిమీద మన సంగీతము పలికించడము సాహస కృత్యమనీ అనుచితమనీ సంగీత విద్వాంసులుగాని సామాన్యజనులుగాని అనుకోవడంలేదు. ఇక కవిత్వసాధనాల్లోకి ఫిడేలువంటి పాశ్చాత్యసాధనాలు తీసుకువస్తే పండితులకూ, పాఠకులకూ తగాదా ఎందుకు? గాయకులకిచ్చిన స్వాతంత్ర్యము కవుల కియ్యకూడదా?-ఈవిధంగా సూచించినాడు 'ఫిడేలు రాగం' అనే చివరకావ్యంలోనూ, కావ్యసంపుటి నామకరణంలోనూ. కవి చివర కావ్యములో ఫిడేలు తీగధ్వనిని అనుకరించడానికి పదాలకు సామాన్యవర్ణక్రమం మార్చి అచ్చు వేసినాడు....

....శ్రీ శ్రీ 'ఇంద్రో' వాక్యాలలో ఎక్కువభాగం సత్యమేనని సరసులంతా ఒప్పుకుంటారు. అయితే ఇందులో ముఖ్యంగా 'విచిత్రమే సౌందర్యం! సౌందర్యమే విచిత్రం!' అన్న వాక్యాలలో సత్యమెంత?....

—['ప్రతిభ' పత్రిక, జూలై, 1940;
''అహంభావ' కవిత్వధోరణి-చిత్రకవిత్వము'
అనే వ్యాసంనుండి.]

శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

గ్రాంధికభాషా శిష్టవ్యవహారికమూ మాత్రమేకాక వాడుకలోవున్న ఏ జాతీయమైనాసరే కావ్యరచనకి పనికివస్తుందని నిరూపించడానికని నండూరి సుబ్బారావుగారు యెంకిపాటలు రాస్తే, పద్యాలూ పాటలూ మాత్రమేకాక ఏ వరస అయినాసరే కవిత్వానికి వాహకము కాగలదని నిరూపించడానికి 'పఠాభి'గారు 'ఫిడేలు రాగాల డజన్' రచించారు. ఇందులో పన్నెండుఖండా లున్నవి. మొట్టమొదటిఖండము 'ఆత్మకథ'లో తమ ఆదర్శాల్ని చెప్పుకొచ్చారు. 'నా ఈ వచనపద్యాలనే తుద్దుకర్రల్తో పద్యాల నడుముల్ విరగదంతాను' అనే ప్రతిజ్ఞను గమనించినప్పుడు విచిత్రమైన

ఆ ఆశయానికి రిచ్చపడతాము. 'చిన్నయ్‌సూరి బాలవ్యాకరణాన్ని చాల దండిస్తాను' అని చదివి, ఈయన లేఖిని సాధనం మాత్రమే కాదు; ఆయుధంకూడా కాబోలు, అనుకొంటాము. 'నా యిష్టం వచ్చినట్లు జేస్తాను'తో వీరియత్నం పూర్తిగా తిరుగుబాటే ననిపిస్తుంది. 'అనుసరిస్తాను నవీన పంథా' అనగానే వీరిది తిరుగుబాటు కాదనీ, అందులో కొత్తరకపు కట్టుబాటుకూడా ఉన్నది కాబోలు అనీ ఆశ పుడుతుంది.

అవును. 'ఫిడేలు రాగాల డజన్' పరిస్తే తిరుగుబాటూ కొత్తరకపు కట్టుబాటూకూడా కనిపిస్తాయి. తిరుగుబాటులోని ప్రధానపు చెత్తని 'ఆత్మకథ'లో కవిగారే చెప్పుకున్నారు. 'ఈ నా వచన పద్యాలనే దుడ్డుకర్రల్తో పద్యాల నడుముల్ విరగదంతాను' అని. ఈ పుస్తకములోని పన్నెండు ఖండాల్లోనూ మొత్తపునడక పక్తు వచనపునడక. పంక్తులవ్నీ గాలిస్తే, అన్ని ఖండాల్లోనూ చేరి,

'కడగంటి చూపయిన పరపరోసీ శశీ'
'మిలియను జనములు మిఱుగురుబువ్వాల'
'గాంధీటోపీ జహ్వార్ జాకెట్'

వంటి పంక్తులు పదికన్నా ఎక్కువలేవు. ప్రత్యేకంగా యత్నించి పూర్తిగా విరగదన్నేరు పద్య గతిని కవిగారు. ఎక్కడైనా ఒక్కచోట తమ రచన 'నీ గుండ్రని మోమందపుతరహా సయితము' అనీ, 'వినూతన పదప్రేమికులు మహాకాముకులు' అనీ గతి నలవర్చుకున్నట్లుగాని కనబడితే, వెంటనే, 'మాకేమీ నచ్చనే నచ్చదు', 'అన్యోన్యమగు దంపతులుకూడ' లాంటి వచనపు దుడ్డుకర్రల్తో ఆగతిని విరగగొట్టిపారేశారు. పద్యానికి జీవము గతిమాత్రమే అని నమ్మి గతిని పూర్తిగా విరిచిపారేశి వీరు తమ ప్రతిజ్ఞని నిలబెట్టుకొన్నారు. కాని యతిప్రాసలుమాత్రము ఆకాశంల్లో చుక్కల్లాగా వీరి ఫిడేలు రాగాలన్నిటిలోనూ మెరుస్తున్నాయి. పద్యత్వము యతిప్రాసల్లోనే నిలిచి వుంటుందని నమ్మడముచేతనే కాబోలు తమరచనలకి 'వచన పద్యా'లని పేరు పెట్టుకున్నారు.

'చిన్నయ్‌సూరి బాలవ్యాకరణాన్ని చాల దండిస్తాను' అన్నది వీరి తిరుగుబాటులో రెండో ప్రతిజ్ఞ. వ్యాకరణసమ్మతమైన 'పలురంగు వలువలుగట్టుకొని లలనలు ప్రదర్శించుకొనుచున్నారు', తొమ్మిదణాల సినిమా టిక్కటునకు తమ బిహార్దేహముమీద యాత్రచేయుటకు హక్కునిచ్చే (?) కొంద రాంగ్లో ఇండియన్ అభాగినులు', 'చిటపట చిటపట చినుకులు పడుచున్నవి కడు నిడిచి నది మనుష్యుల నడక', వంటిపంక్తులు చాలాచాలా వాడినప్పటికీ, 'ఎవర్నని', 'అతగాడు', 'దోస్తాను', 'వొత్తుకుంటూ', 'నాగరీకులు' లాంటి వాడుకమాటలు చివరవరకూ వాడుతూ గ్రాంథికసూత్రాల్ని పాటించకపోవడముతో ఊరుకోక, 'ఉపజ్ఞ నాకుఁ లేదని' 'ప్రదర్శనము చేతఁ స్తంభీభూతంబయిన', 'పోసినట్లుం గురిసేటి', 'లోనఁ మాట్లాడుటకు' అని కశితో నకారపు పొల్లును పదేపదే ప్రయోగించి వ్యాకరణాన్ని ఉడికించి, 'తలక్రాల్చే, పరిగిస్తూన్న. పరిమార్పుట, వినుబడలేదే, అధికమగుచుంది' అనే కృతకప్రయోగాల్తో వెనక్కితిరిగి వెళ్లిపోయే వ్యాకరణాన్ని వెక్కిరించి మరీ వదిలారు. మొత్తంగా రచనలన్నిటినీ పరికిస్తే, 'నా యిష్టంవచ్చినట్లు జేస్తాను' అనీ ఈయన ప్రథమఖండములో చెప్పినదికూడా జ్ఞాపకమువస్తుంది. 'భావకవిని మాత్రము కాన్నే',

'పోగా', వయిటవేసులోకీ, 'తిరుగుచుంది', 'హంగ్రీకనులు', 'మేమాసము', 'మూత్తో', 'క్యాజ్జేయ' మొదలైన కుదిరీకుదరని స్వతంత్రపుప్రయోగాలూ, 'బ్లడీ, హయిహీలయాన, రుమాన్‌టిక్‌గా' వంటి ఇంగ్లీషుమాటలూ, గరం, గమ్మత్, కులాసా, నాజూకు' వంటి హిందూస్థానీపదాలూ, పరిష్వంగగ్రస్తము, చంద్రాగమనము, సత్యనారాయణకృతరామాయణము వంటి పంస్కృత సమాసాలుమాత్రమే కాక, విశాఖ, గోదావరీ, గుంటూరూ, నెల్లూరూ మాండలికాలుకూడా ధారాళంగా వాడడం ఇష్టంవచ్చినట్లు చెయ్యడముకాకపోతే మరేమిటీ? జర్మనీ యుద్ధానంతరము యూరపులో బయల్దేరిన నియమభంగచాపల్యముకూడా వీరి రచనలలో, '20 అయిటమ్సు లించి' 'ఇన్‌గ్లీష్దానిని నన్‌నున్జేపట్ట వద్దని గద్దిన్చినా కూడ'వంటి ప్రయోగాల్లో కనపడుతూంది. ఉచ్చారణనిబట్టిన వర్ణక్రమము మారాలని సూచించడానికి కాబోలు 'చైనా, పైన, సౌందర్యము, మౌనము'వంటి ఐత్వ, ఔత్వపదాల్ని 'చయినా, పయిన, సవుందర్యము' అని విరిచేశారు. 'త్రుప్తీ, హ్రుదయమూ' అని ఎందుకు రాయలేదా అని అనిపించింది నాకు. 'ఫిడేలు రాగాల డజన్' అనే పేరులో అట్టమీద 'ఫిడేలు'కి బదులు ఫిడేలుబొమ్మ వేయడమూ, అంకితములో 'మృణాళినికి; కాదు కళ్యాణికి; కాదు ఇరువురికి' అని ఆలోచన చూపించడమూకూడా వీరి స్వంతపద్ధతికి ఉదాహరణాలే. ఈ పద్ధతిని బి. వి. సింగరాచార్యులుగారిలాగ,

'ఆ మాసిన నల్ల మసిష్టం
లో....వచ్చి మెల్లగా
గదిలో light ను తగ్గిస్తే
ఎట్లాగుంటుందో బోలో
ఈ beauty worshipper కి'

అని ఏ భాషలోని పదాలు ఆ భాషలోనేవేసి, శ్రీ శ్రీ చెప్పినట్లు,

'న-న-న-నత్తిమాటలుకూడా
మ-మ-మ-మన కవిత్వం ఉండొచ్చు'

గనక కొన్ని నత్తిమాటలుకూడా చేర్చివుంటే, ఇంత చిన్నపుస్తకంలో అన్నిమార్పులు చెయ్యగలిగిన పతాభిగారి జాగ్రత్త ఇంకా నిండుగా ఉండియుండును.

మనకి సాధారణంగా తెలిసిన కవితాసామగ్రిని వాడక అంతా సరికొత్తసరుకు వాడడము 'పతాభి'గారి తిరుగుబాటులో మూడోయెత్తు. బందరువీధుల్లో బేహారి అమ్మిన కవితాసామగ్రి కపురంపుం బలుకుల్ తుషారజలముల్ కల్వాల్, ఏకధ్వాన మచ్చపు బంగారము జ్యోత్స్నల్ చల్లగాలుల్' కూడా ఈయన నాగరికదృష్టికి నచ్చనే నచ్చవు. బాదంఖీరూ, డీలక్సు కుషన్ సోఫాసనమూ, అమ్మంతాజనపు పూతా, కనిమారాలో టీపార్టీ - ఇవీ కవికోరే సుఖానుభవాలు. కామాక్షీ స్పర్శవల్ల 'పతాభి'కి కలిగేది గగుర్పాటు కాదు, 'అపూర్వంబగు మజా'; మైమరపు కలగదు; 'నోరూరుతుంది'. లీల్ అధరాలలో సుధారసముకాదు ఆయనకు గోచరించేది; జహంగీరు తీపు బ్రహ్మానందముకాదు ఆయనకు కలిగేది; బలే సరదా, బలే గమ్మత్తు; నయనోత్సవమూ, పులక

రింతలూ ప్రాణులకు కాదాయన ఆరోపించేది ప్రాణంలేని కామాక్షి కోకకి: కర్ణపేయత్వమూ, కీరవాణులూ, హిమాలయమూ, మినుకుమినుకుమనే దీపికలూ, ముఖచంద్రుడూ వీరి కావ్య ప్రపంచంలో తొంగిచూస్తున్నాయే అంటే అది యతిప్రాసల్ని సర్దుబాటుచెయ్యడానికి మాత్రమేకాని అంతకుమించినపనికి కాదు. వీరు సృష్టించేపాత్రలకుకూడ 'విచిత్రంబగు భావాలు కలవు.'

'యెలక్ట్రిక్కు దీపాలకుమల్లే ఈ మూన్లయిటుక్కూడా స్విచ్చుండిన ఏం బాగుండును' అని 'పతాభి' అంటే 'జిలేబీలాగా ఈ చంద్రచక్రాన్ని క్రుంగివేయాలనిపిస్తున్నది' అంటుంది కామాక్షి. నాయర్రోడ్డునపోయే నవ్యస్త్రీ యందం శాఖాహారుడగు పతాభికి మాంసాహారంమీదికి బుద్ధి పోనిచ్చిందట. భువికార్చిన కన్నీటిచుక్కల్లాగ తారకలు గగనములో రగులుచున్నవట. మిలియను జనములు మిఱుగురుబువ్వల కొరుకుచున్నటులున్నదట మేఘధ్వని: లీల 'నాలో సమానమయిన లావుం గల్గి దిట్టంగా జంతువట్లుంటుంద'ట. 'అమెరికన్ కార్లు ఉబ్బుకొనివచ్చే నెక్సు అప్పీలు'తో 'అమెరికన్ స్త్రీలరకం వున్నవ'ట: ఇవన్నీచూస్తే 'ఇంద్రో'లో శ్రీ శ్రీ ఉద్ఘాటించిన 'విచిత్రమే సౌందర్యం: సౌందర్యమే విచిత్రం!' అన్న సూత్రాన్నే గాఢంగా నమ్మి, 'పతాభి' గారు ప్రతీ అడుగులోనూ కశితో ఈ విచిత్రాన్నే సాధించారా అనిపిస్తుంది. అంతమాత్రమే అయితే ఈయన ప్రయత్నమంతా సంప్రదాయాల విరగబాటుకోసమే అని నిశ్చయించవచ్చును.

కాని, వీరి విచిత్రంబగు భావాలనన్నిటినీ పేర్చుకుని విజ్ఞానశాస్త్రజ్ఞుడిలాగ వాటిని పరిశీలిస్తే చిత్రమైన ఒక కట్టుబాటు గోచరిస్తుంది. ఈ కట్టుబాటే వీరిని ఆధునిక కవికుమారులలో చేరుస్తుందనికూడా అంటాను నేను. ఏమిటీ కట్టుబాటూ అంటారా? మనవి చేస్తున్నా.

వీరి కవితాదృష్టి అంతా నగరీక (urban) దృష్టి. మద్రాసునగరంలో మందయానలూ, మలయానిలమూ, కోకిలాగానమూ ఎక్కడనించివస్తాయీ - బాటా హాయిహీలుషూనలూ, బంగాళాఖాతం మీదినుండివచ్చేగాలీ, విధివిలాసంలేని బస్సు ట్రాములగోలా తప్ప? మరి అనుభవాన్నిబట్టి రచించే మద్రాసుకవికి ఏది కవితాసామగ్రి కాగలదు? రోజల్లా ఏ ఆపీసులోనో అకవుంట్లతో అనంతమగు యుద్ధంసాగించే నగరీకుడికి, డ్రాయింగురూములో గోడకి తగిలించే చిత్రాలూ, నాగరికకన్యల పవుడర్ పూయబడిన ముఖాలూ, సోయగముకల అమెరికన్ కార్లూ, రవికందున గుచ్చబడిన లేడీస్ పార్కర్కలంబులూ, కమాన్లతో డోములతోనున్న ముఘల్ ష్టయిలు దేహంపు కట్టూ కాక. ఆకర్షించి పట్టగల సౌందర్యమేముంటుంది? అందుకే 'పతాభి' గారు 'తగిలింపబడియున్నది జాబిల్లి చయినాబజారు గగనములోన' పయిన అనీ, 'క్వీన్మేరీసులోని కీరవాణుల పొడిపాము కొనబడిన ముఖాలు చూస్తూవుంటే నోరూరుతుం'దనీ, 'యమెరికన్ కార్లు.... ఉబ్బుకొనివచ్చే 'నెక్సు అపీలుతో....అమెరికన్ స్త్రీలరకం వున్నవి' అనీ, 'రవికందున గ్రుచ్చబడి' స్వర్గద్వయం మధ్య నూగాడుచున్న, ఆ స్త్రీ వక్షముమీది, లేడీస్ పార్కర్కలంబుగానున్న నేను నా రక్తాన్నే సిరాగా పోస్తాను' అనీ 'ముఘల్ ష్టయిలు దేహంపుకట్టు జూచుట నాకు అమ్మ తాంజనం పూసినట్లుంది' అనీ రాశారు. నగరముకో రంగులన్నీ ఉన్నప్పటికీ, పల్లెపట్టులోవలె పచ్చని వృక్షరాజములూ, నక్షత్రఖచిత నీలాకాశసౌందర్యమూ, వర్ణకుసుమావృత లతానికుంజములూ, కాద్వలస్థలులనడుమ మెల్లగా సాగిపోవు నదీనదములూ, పంధ్యాబుణాంకులూ నిర్మల

స్థితిలో గుర్తించుటకు వీలుండదు. కనుక నగరీకకవికి రంగులతో కంటె చలనముతోనే ఎక్కువ పరిచయము. కాబట్టి అతని కావ్యాలంకారసామగ్రిలో భ్రాంతిమంతమూ, ఉత్ప్రేక్ష, రూపకము కంటె స్వభావోక్తే ఎక్కువగా కనపడుతుంది. 'ఏచ్చి ఉబిలాటంతో....మనుష్యులు, మోటార్లు, ప్రాణాలు, యంత్రాలు, భుజాలురాసుకొంటూ, ఉన్మాదంతో త్రోసుకొంటూ, వొత్తుకుంటూ పోతున్న'వట. 'పలురంగు వలువలగట్టుకొని లలనలు ప్రదర్శించు' కుంటున్నారట 'మరీనా'లో. 'మర్యాదస్తులుగూడ అంగళ్లందున కళ్లకు అగపడిన వరండాలందున తమదుస్తులు తడస్తాయని వొదుక్కొనుచున్నా'రట: నీళ్ల పారుచుండేవీధుల్లో జలాంచలమును ఇరువంకల విరజిమ్ముచు బస్సులుమాత్రము ఊస్సని పోతున్నవట: చల్లారామ్ము షాపుముందు 'వసంతకాలంపు టఖండ అమ్మకాలని అడ్వర్టయిజు చేయబడి' యుండడాన్నిబట్టి (చెట్లు చిగిర్చడమునుబట్టికాదు:) మద్రాస్సిటీలోకి వసంతర్తువు వచ్చియుండాలట. స్వభావోక్తిని పట్టి యిచ్చేస్తుంది. ఈ ఉదాహరణ చూడండి. ఉడతలు ఎలుకలు మిడతలు చచ్చిపడియున్న చవిటికాల్వలనీరు పొంగి, మురుగు గబ్బుగల గాలివడితోడ చిటపటచినుకులు పడుచున్నవట. 'పతాభి' గారి వర్ణనలు చాలామట్టుకు యధార్థమాత్ర వర్ణనలే.

అయితే ఈ ఫోటోగ్రాపులమధ్యన అక్కడక్కడ కవిగారి కల్పనని చూపించగల వెన్నెలు వెక్కిచెక్కూడా కనబడకపోలేదు. సగం కాంతి సగం చీకటిగల యిండ్లలోపల భోగంచానలు ఫ్యాన్సీమార్కట్లోని జపాన్ సరుకుల్లా మవునంగా కూర్చోనున్నారట. మద్రాసుపట్టణపు టశాంతంలో నవ్యస్త్రీమీద కళ్ల నిల్పాట డీలక్సు కుషన్ సోఫాలమీద కూలబడినట్లుంటుందట. నవ్యస్త్రీ కన్నులు క్రాస్వర్డు పజిల్స్‌లాగున్నవట. ఆమెచేతులు బిగ్ బ్రాకెట్లట. వీటిలో కవి మానసమేకాని హృదయమంతగా బింబించడములేదు. ఎట్లు బింబించును: వెండిరూపాయ ఘలంఘలా శ్రావ్య సంగీతము కర్ణపేయముగా కర్ణాలలోనూ గుండియలందుగూడ ముఖరించుచున్నదాయెను. మరి వేరు సౌందర్య మెట్లు ప్రవేశించగల దీ నగరీకుని గుండెలోనికి:

రోడ్డు దాటటానికని వేచియుండే రెండు మూడు నిముషాల్లోనూ మద్రాసువానునికి గోచరించే అపూర్వదృశ్యం ఇది-చూడండి.

నటరాట్టులాగా నతండుకూడ
మృత్యుంజయ నృత్యంబును
సల్పుచుంటాడు సతతము
బిల్బ హారన్ల తాళంతోడి
యలక్ట్రిక్కు హారన్ల రాగానికిన్ని
మోటారు సయికిళ్ల మృదంగానికినీ
అనుగుణ్యంగా నర్తిస్తుంటాడు
తటాల్మని ఇటూ అటూ తిరుగుచు
హస్తాల నందమ్ముగ ద్రిప్పుచు.

ఇందులోనూ వైచిత్రియే:

అయితే 'మద్రాసువానుడయేది, న్యూయార్క్‌లో సైక్లోస్కోపరు వాసుడయ్యేది, మానవు డన్నవాణ్ణి ఆకర్షించి లాగేది ఒకటున్నది. వెండిరూపాయ ఘలంఘలలూ, అమెరికన్ కార్ల హోయ గమూ, అమృతాంజనపు పూత దానిదగ్గర తీసికట్టు!

దాని బంగారుగంటల చిరుసంగీతము మద్రాసువాసుని గుండెలోకూడా మార్మ్రోగుతుంది. దానికి నగరీకకవి జవాబేమిటి? అందులో అతని అంతరాంతరాలు పెల్లగిలితీరాలి. పెల్లగిలాయి కూడాను. చూడండి. అంకితములోనే మృణాళినికి, కాదు కళ్యాణికి; కాదు ఇర్వ్వరికి, అని తట పటాయించినాడు. 'ఆ స్త్రీ హస్తములోని హ్యాండుబ్యాగయ్యున్న నేను ఏం బాగుండును' అంటు న్నాడు. తడిసిన ఏనాద్దాని వయ్యంటా, జాతికన్నయ రొమ్మూ, చూస్తూచూస్తూ తన్మయుడైనాడు. సహాధ్యాయిని సీతా, లీలా, కామాక్షీ, మృణాళినీ, కళ్యాణీ (మిసెస్ మాథ్యూసో)?; - ఇందరూ చాలక, మింటుస్ట్రీటు ప్రవేశించి, అక్కడికివచ్చే అన్నివిధాల మనుష్యుల మూకని చూచి వేదాంతి అయి కవిత్వం చెపుతున్నాడు చూడండి. ఇంతవరకూ పెట్టుకున్ననియమాలు పటాపంచలై పోయి, వచన వద్యం నదీప్రవాహమై పోయింది.

'అంతా బూటకం అంతా నాటకం
గొప్ప అబద్ధం పూజారి యబద్ధం
పరపురుషునిజూచి తలవాల్చే
వతివ్రత సతీత్వ మబద్ధం
యోగులబద్ధం, అందరూ అబద్ధం సర్వమబద్ధం
కానీ నీవుమటుకు ఓ భోగందానా!
ముసుగులేని నిష్ఠురమగు నిజానివి!'

కదామరి: నగరీక అహంభావకవిచేత గేయకవిత్వంకూడా చెప్పించింది. పతాభిగారి ఉపజ్ఞకి గొప్ప ఉదాహరణం 'కామాక్షికోక'. ప్రాణంలేని కోకకి కామాక్షి నగ్నాంగమ్ముచూపి ప్రాణం తెప్పించారు. శ్రోణీపక్షోపీఠభూముల్ను డయిరక్టుగా ఆక్రమించి పులకరించిపోయిందట కోక. ఇక విద్యార్థుల్, దొంగలు, త్రాగుబోతులు, లీడర్లు, ప్లీడర్లు, పూజారులు, జారులుమాట చెప్పేదేమిటి?

నగరీక కవి సందేశము వినండి:

'నీవుమటుకు ఓ బోగందాన
నీడ పడనటువంటి నిర్మలమగు నిజానివి.'

—['కిన్నెర' పత్రిక, 1948 నవంబరు; 'పతాభి'
(సంప్రదాయాలమీద ఆధునికకవుల తిరుగుబాటు)]

•

ఇదే శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు 20 ఏళ్ల అనంతరం 1963 డిసెంబరు 'భారతి'లో అర్ధశతాబ్దపు ఆంధ్రకవిత్వము: 'నవ్యాధునికులు' అనే ధారావాహిని శీర్షికక్రింద మళ్ళీ 'పఠాభి'ని గూర్చి కొంత ఆ పాతదానితో మరికొంత కొత్తదీ కలిపి ఇట్లా వ్రాశారు:

'.....వీరందరూ పద్యాన్నివదలి స్వేచ్ఛారీతినీ, మాత్రాచ్ఛందాల్నీపట్టి రచించారు. తిక్కవరపు పట్టాభిరామరెడ్డిగారు యత్నించి 'నా వచనపద్యాలనే దుడ్డుకర్రతో పద్యాలనడుములు విరదంతాను' అన్నారు. అయితే వీరికి సమలయ మీద కోపమున్నట్లు లేదు. బంగాళీ పాటల వరుసలు కాబోలు కొత్తగా నడిచేపాటలు వీరు చాలా వ్రాశారు. (ఇవి 'కైత నాదైత' అన్నవారి వ్రాతపతిలోనివి. ఈ పరిచయవ్యాసపూర్ణతకు లోభించి వారి యుపేక్ష ననురోధిస్తూ కొన్ని ఇస్తున్నాను.) అంత్యప్రాసలు వీటి ప్రత్యేకపు టందము. నాయికల భేదములు వీటి వస్తువు.

'ప్రియుని గలయుకోరిక
లాగగ నుడిరీతిని
రయమున నభిసారిక
పోవు విజనవీధిని'

'సంతోషితాత్మ స్వాధీనపతిక
రమణీయ నవ్య లావణ్యలతిక'

'విదియరాతిరి జాబిలి
విధముగ కడు సన్నగిల్లి
తగ్గియుండ తనూవల్లి'

'విడిచి ప్రణయకోపము
సఖీ!
చంద్రముఖీ! నీదు
నవ్వు మోము జూపుము'

'పుడమియంత పుష్యమాస
రాత్రకాలిక
శీతమం దణంగియుండి
శవము పోలిక;-'

శ్రీ శ్రీ ప్రాసక్రీడలలో

'తురాయికంటె ఆ
కురాయికంటె కీ
చురాయికంటె హిమాంశురాయి గొప్పవాడు'—లో లాగ ప్రాసలు క్రీడ కోసమే ప్రవేశిస్తాయిగాని అర్థాన్ని సాగించవు. పఠాభిగారి ప్రాసక్రీడలలో అర్థము ఇరుకున వడదు.

'రా శ్రవణము
లా జీవనము
తో జాంగలము
నా జీవనము' అంటారీయన. లాఘవము పాలపై నురుగులాగ పైపైనే కాని, లోతులలో ఉండదు. వీరి రచనలలో.

'దేవా
నీ సేవా శ్రీ నివాఃసీ చిత్తమందు గ్రావా
మయ భావాల్విడ వేలరఃనన్నేలరఃʼ అంటారు. ఈ క్రీడలలో అందము పాధించా రీయన శ్రీ శ్రీ కంటె జాస్తిగా.

'కురుస్తూంది కురుస్తూంది
కుంభవర్షం కురుస్తూంది
గగనమే దగ్గరకు వచ్చీ
బిగ్గరగా అరుస్తూంది.'

'ఎగురగొట్టబడి
విడిన జుట్టుముడి
నల్లగట్టులాగు గనబడ్డు
గిరుల నట్టనడి
దుముకునట్టి వడి
గలిగి అట్టహాస్యనది పుట్టు
రగులు నాట్యమాడ నటరాట్టు'

'సఖిఃనీ కలహా
పమాలిక లహాఃవసంత కుసుమా
లసంతలు సుమాఃʼ

'బ్రతుకు ముళ్ళబాటలలో
చీకటిలో చిచ్చులలో
పాటుబడీ వాటుబడీ
పోతున్నది నా బండి'

వచ్చివచ్చి అనిబద్ధకవిత్వానికి చేరేరు. ఇది చదువరిగుండెకు అనుభవపు ఇంజక్షను.

పట్టాభిరామరెడ్డిగారు మేధావులు. ఆధునికి కవిత్వపురీతుల్ని పరిశీలించుకుంటున్నారు. కవుల యత్నాలన్నిటి మంచిచెడ్డలూ గుర్తించుకొన్నారు. పద్యం తెలుగుకవిత్వంలో హక్కులేని అధికారం చెలాయించింది. పంద్రెండు శతాబ్దాలపాటు. ఈ అడ్డును తీసెయ్యాలని వచనపద్యాలు రచించారు. ఇతరులు చెప్పని ఆశయాన్ని వీరు చెప్పేరు. పద్యం కవిత్వానికి అడ్డా? ఆహా అడ్డే. అయితే తిక్కనాదులెందుకు రాశారు? 'ఆ అడ్డుతో రాయడం గొప్ప అనుకునీ.' నిర్వచనోత్తర రామాయణం వ్రాశారుకదా ఆయన. మళ్ళీ పాతపద్ధతికి ఎందుకు దిగేరూ? వ్యర్థపదాలూ అక్కరలేని విశేషణాలూ వాడకుండా ఏ తెలుగుకవైనా వ్రాశాడూ? సంస్కృతకవులు వ్రాశారు వాల్మీకాదులు. మరి సంస్కృతంలో లేని వ్యర్థపదాలూ, పద్యమంతా ఆక్రమించే సమాసాలూ, యతిప్రాసల సంకెళ్లూ, గణ ఛందస్సులూ తెలుగు నెత్తిమీదికి ఎందుకు తెచ్చిపెట్టారూ?

ఎప్పుడు తెలివిడివస్తే అప్పటినుంచి మారడము చైతన్యవంతుల లక్షణం. పట్టాభిగారు 'పిడేలు రాగాల డజన్'లో వచనపద్యాలు వ్రాశారు. (ఇక్కడ 'పద్యాలు' అన్నది 'కావ్యరచనా సాధనము' అన్న అర్థములో వాడేరు. కులకము (poem) అన్నపేరు పెట్టుకున్నాసరే.) వాటిలో పద్యానికున్నట్లుగా నడక ఎక్కడైనా స్ఫురించిందా, వెంటనే ఆ నడకని విరిచిపెట్టారు. 'పిడేలు రాగమ్ పిడేలు రాగమ్' అన్నారు. ఏదో నడక స్ఫురించింది. 'పిడేలు రాగంబులు' అని విరిచారు. 'వినూత్నపద ప్రేమికులు మహాకాముకులు' అనగానే మళ్ళీ నడక స్ఫురించింది: 'అన్యోన్యమగు దంపతులుగూడ' అని మళ్ళీ విరిచారు. అయితే, వీరిపద్ధతి వీరిదే కనుక వచనపద్యాల శైలి కోసము కాబోలు 'కాన్నేను', 'కవిన్నేను', 'నాకున్', 'బందిపోటున్' 'మోమందము' వంటి పదాల్ని వాడారు.

వీరికవిత్వములోని పోలికలు నాగరవాసుల అనుభవములోనివి....వీరిరచన అంతా ఆధునిక నాగరవాసి ధనికస్వామి కళ్ళజోడు ధరించి చూచి రచించినట్టిది.....

పట్టాభిరామరెడ్డిగారితో కవితా సంప్రదాయాలమీది తిరుగుబాటు చాలామట్టుకు వ్యర్థి అయిపోయింది....వృత్తాల్ని అర్థానికి అనుగుణంగా విరిచి అచ్చువేశారూ,....పుటకి ఒక గీత పద్యమూ, వ్యర్థిగాని పద్యాలూ అచ్చువేశారూ,....వ్యాకరణాన్నీ పద్యాల్నీ వదిలేశారూ, పలువురు కవులు వచనపద్యాలు వ్రాశారూ,....ననన నత్తి....మాటలూ కక....కవిత్వంలో ఉండవచ్చన్నారూ, గడ్డిపరక మొదలు గగన కుసుమాలుదాకా పదార్థాలన్నీ - కామాక్షి కోకతోసహా - సామగ్రి అయినాయీ, అలంకారసంప్రదాయాలూ, అనుభవసంప్రదాయాలూ అచ్చువేసే సమ్మర్దమయ్ ఆల్ ఓ ఇంకా నేను మరిచిపోయి చెప్పని సంప్రదాయాలూ అన్నీ విరిగేయి. ఇకముందు? ఇక ముందేమిటి?

ఏ నియమాలూ లేవు కనుక అనిబద్ధమైన శుద్ధమైనకవిత్వం రావాలి. దాని మచ్చు పటాకీలు పేలేయి యిదివరకే.....

*

సి. నారాయణరెడ్డి

తిరుగుబాటు స్వభావము :....(1930-40 లమధ్య) ఈ స్థితిలో క్షీణదశోన్ముఖమైన భావకవిత్వ మునకు వ్యతిరేకముగా తిరుగుబాటుచేసి, సరిక్రొత్త ప్రయోగములను చేసినకవులు శిష్ట్లా ఉమా మహేశ్వరరావు, శ్రీ శ్రీ, శ్రీరంగం నారాయణబాబు, పఠాభి.....చందస్సులో శిష్ట్లా, పఠాభి: వస్తుభావములలో శ్రీ శ్రీ, నారాయణబాబు తిరుగులేని తిరుగుబాటును చేవదీసినారు....

....శ్రీ శ్రీ, నారాయణబాబు సర్రియలిజముచేత ప్రభావితులై అనేకగేయములు రచించిరి. శ్రీ శ్రీ,'లెఫ్ట్-వింగర్స్' మార్గంలో పయనించి తెలుగులో మార్క్సిస్టుప్రభావముగల గొప్ప గేయ ములను,సృష్టించినాడు. ఇక పఠాభిపై ఫ్రాయిడ్ ప్రతిపాదించిన 'సెక్సు' బలవత్తరమైన ప్రభా వము వేసినది. సర్రియలిజములోని రచనాసంవిధానక్రీడలను, ఇ. ఇ. కమింగ్స్‌వంటి చమత్కార కవుల 'గమ్మత్తు'లను, శబ్దముల కసరత్తులను శిష్ట్లా, పఠాభీ స్వీకరించినారు. పఠాభి ఆరుద్రలపై ఇలియట్ నగరజీవనచిత్రణము చెరిగిపోని ముద్రవేసినది....ఫ్రాయిడ్ ప్రతిపాదించిన 'వ్యక్తా వ్యక్తము'లోని భావములను వదలిపెట్టి, కేవలము కామోద్రేకప్రదాసమైనగేయములు పఠాభి రచించినాడు.

....శ్రీ శ్రీ 1933 లోనే భావకవిత్వవలయమునుండి బయటపడి, మార్క్సిజముచేత ప్రభా వితమైన గీతములు రచించినాడు. ఇంచుమించుగా శ్రీ శ్రీతోపాటే గొంతు మార్చుకొన్న ప్రతిభా శాలి నారాయణబాబు. శిష్ట్లా 1931 ప్రాంతమునుండియే అతి నవ్యరచనలుచేసినను అది 'విష్ణు ధనువు' రూపములో 1938 లోగాని రాశికి రాలేదు. ఈయని 'నవమి చిలుక' 1938 లో వెలు వడిన గేయసంపుటి. ఇక పఠాభి 'ఫిడేలు రాగాల డజన్' 1936-37 లమధ్య వెలువడిన అతి నవ్యకవితా సంపుటి. ఈ నలుగురిదారులు వేరు. కావున ఎవరి ప్రభావ మెవరిపై కలదనుప్రస క్తి లేదు. నలుగురును పాశ్చాత్యకవితా ధోరణులచేత ప్రభావితులైనవారే. పైగా నలుగురు నాలుగు త్రోవలు త్రొక్కినారు. ఈ నలుగురికి తిరుగుబాటుమాత్రము సమాన లక్ష్యము. సరిక్రొత్త ప్రయోగ ములతో సాహిత్యజగత్తును సంభ్రమ చకిత మొనర్పవలెననుకోర్కె ఈ నలుగురి కుండినది.

పఠాభి 'అహంభావము' :—పఠాభి పూర్తిపేరు పట్టాభి రామిరెడ్డి. పట్టాభి అనుశబ్దమును 'పఠాభి'గా మార్చుకొనుటలోనే ఇతని నవ్యతాప్రీతి కనిపించుచున్నది. ప్రమాదినామసంవత్సర ములో ఇతని కవితాసంపుటి 'ఫిడేలు రాగాల డజన్' అనుపేర ప్రకటింపబడినది. ఈ సంపుటి ముఖపత్రముపై 'ఫిడేలు' అను అక్షరములకుబదులుగా ఫిడేలుబొమ్మ చిత్రింపబడినది. దానిక్రిండ 'రాగాల డజన్' అను అక్షరములు ముద్రింపబడినవి. ముఖపత్ర ముద్రణములోగూడ ఈ కవి నవ్యత చూపినాడు. ఫిడేలు పాశ్చాత్యవాద్యము. పాశ్చాత్యవాద్యమైన ఫిడేలుపై ఆధునికకాలమున కర్ణాటకసంగీతము పలికించినట్లుగా, ఇంగ్లీషు కవితారీతులను తెలుగుభాషలో ప్రదర్శించవచ్చునను ఉద్దేశముతో కవి ఈ నామకరణము చేసియుండును. 'రాగాల డజన్' ఈ సంపుటిలోని పండ్రెండు

గేయములకు ప్రతీకగా వాడబడినది. శ్రీ శ్రీ 'ఇంట్రో'లో పేరొక్కన్న 'విచిత్రమే సౌందర్యం, సౌందర్యమే విచిత్రం' అన్న అభిప్రాయమునకే కవితా సంపుటిలోని ప్రతిగేయము ప్రత్యక్ష సాక్ష్యము. ఈ యభిప్రాయము ఆస్కార్ వైల్డు వెల్లడించినాడు. (వక్రోక్తి కావ్యజీవితమన్న ప్రాచీనుల అభిప్రాయము దీనిలో సంబంధించుచున్నది.) కళలన్నియు ప్రయోజనరహితమైనవని, వైచిత్రమే కళలప్రయోజనమని ఆస్కార్ వైల్డు ప్రవచనము. ఇరడు 'కళ కళకొరకే' అన్న సిద్ధాంతమును బలపరచిన కవి. పతాభిపై ఈ సిద్ధాంతప్రభావము ప్రగాఢముగా నున్నది. పైగా కర్త, కర్మ, క్రియలకు విడాకు లిచ్చినా డితడు. నావకవిత్వమును కెదురుతిరిగి తాను 'అహంభావ కవి' నని చెప్పుకొన్నాడు. కాంగ్రెసు రాష్ట్రపతి స్థానానికోసం, బాబూ సుబాసుబోసుతో పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ పట్టాభిని గాన్నేను, మరో పట్టాభిని' అని అనవసరముగా పట్టాభివంటి జాతీయనాయకునీ ఎత్తిపొడిచినాడు. తనకు విచిత్రమైన భావములున్నవని కన్నులలో పెలిస్కోపులు, మయిక్రాస్కోపు లున్నవని చిత్రముగా చెప్పికొన్నాడు.

'నా ఈ వచనపద్యాలనే దుడ్డుకర్రల్తో
పద్యాల నడుముల్ విరుగదంతాను;
విన్నయసూరి బాలవ్యాకరణాన్ని
చాల దండిస్తాను.'

అని తెలుగువ్యాకరణముపై, ఛందస్సుపై దాడిచేసినాడు. ఇంగ్లీషుభాషా భాండారములోనుండి ఇష్టము వచ్చినట్లు మాటలు దోచుకొందునని ఘంటాఘోషముగా చెప్పికొన్నాడు. చివర కిట్లనెను.

'అనుసరిస్తాను నవీనాపంథా; కానీ
నావకవిత్వమాత్రము కాన్నే; నే
నహంభావకవిని.'

ఈ చరణములలో పతాభికిగల అహంకారము, విశృంఖలత్వము, వైచిత్రీప్రియత్వము గోచరమగును. అనుటతోనే ఊరకుండక అన్నంతపనిచేసిన తిరుగుబాటు దారీతడు. తెలుగులో ఇంత నిర్భయముగా, నిరంకుశముగా తిరుగుబాటు ప్రకటించినవారు లేరు. ఈ సంపుటిలోని గేయములన్నియు వచనగేయములే. ఈ గేయములలో ప్రధానవస్తువు కామము (సెక్సు)....

ఈ సంపుటిలో కవి పద్యముల నడుములేగాక, గేయముల నడుములుగూడ విరుగదన్నినాడు. వచనగేయములను నడిపించుటలోగూడ ఇతనికొక నియమములేదు. అంతర్లయ, ఊపు, విరుపును మొదలైన వచనగేయ గుణములీ సంపుటిలో కొరవడినవి, వచనములోని కర్త, కర్మ, క్రియలను తలక్రిందులుచేసి గేయరూపములో పేర్చినట్లు కనిపించును.

'ముఖరింపుచున్నది మీ కర్ణాలలో
గుండియలందుగూడ, వెండిరూపాయి
ఘలంఘలా శ్రావ్యసంగీతము కర్ణపేయముగా'

కొన్నిచోట్ల వట్టివచనము వ్రాసినట్లుండును.

'భ్రూ విక్షేపముచేతనే బండ్లన్
బిలవంతముగా నడుపగల మహా
సామర్థ్యంబున్న దతడికి.'

ఈ లక్షణములన్ని పతాభి తిరుగుబాటుధోరణికి నిదర్శనములే. ఈ సంపుటిలోని భాష గూడ ఒకపద్ధతిలో లేదు. గ్రాంధికరూపములు, వ్యావహారికరూపములు, 'చెట్టపట్టాలు' పట్టుకొని పోవుచుండును. గ్రాంధికభాష నవహేళనచేయు దృక్పథములో 'భరతనాట్యం బాడుచున్న', 'నన్నుం ధరించినది', 'తీవ్రాలీవ్ర తపస్సుం జేయుచున్నాడో' మున్నగుప్రయోగములు బుద్ధి పూర్వకముగా చేసినాడు. విడిగా యధేచ్ఛగా ఇంగ్లీషుమాటలను ప్రయోగించుటలో ఆగక సమాసములలోగూడ ఇంగ్లీషుపదముల నిరికించినాడు. 'దుస్సాధ్య కాంపిటీషను', 'మే మాస మధ్యాహ్నకాలము', 'హంగ్రీకనుల', 'ప్రభాతరేజరు' మున్నగున విట్టివే. భాషాచ్ఛందస్సులవిషయములోనేకాక వస్తువులోగూడ గొప్ప ప్రయోగములు చేసినకవి యీతడు. నగరజీవన చిత్రణమునకు నాందిపాడిన దీతడే. ఆధునికజీవితములోని వివిధఘట్టములనుగూర్చి కవిత్వము వ్రాయుటలో, తెలుగులో నగరజీవితమును వస్తువుగాతీసికొన్న అతి నవ్యులలో ప్రథముడితడే. వస్తుభావ పద వైచిత్రికి పతాభినిచెప్పి ఇంకొకరిని చెప్పవలెను. ఫ్రాయిడ్ ప్రతిపాదించిన సెక్సు ప్రాధాన్యమును తెలుగుకవిత్వములో తొలిసారిగా ప్రవేశపెట్టినవా డితడే. శ్రీ శ్రీ 'ఇంద్రో'లో వెలిపుచ్చిన 'అవ్యయం అనావ్రాదితంగా ఆకాశమధ్యంలో ఊగవచ్చును. విభక్తి విశృంఖలంగా షికారు పోవచ్చును' అను మాటలను 'అక్షరాల' నిరూపించినవాడీ కవి. ఈతడు వ్రాసిన 'నే నహంభావ కవి'ని అన్నమాటను పురస్కరించుకొని ఈ తెగకుచెందిన కవిత్వమునకు 'అహంభావకవిత్వము' అని నోరి నరసింహశాస్త్రిగారు నామకరణము చేసినారు. కాని తిరుగుబాటుచేసిన కవులందరు 'అహంభావ'మును ప్రదర్శించువారే కావున ఈ పేరు ప్రత్యేక కవితాధోరణికి చెల్లకనుదృష్టితో నేను దానిని స్వీకరించలేదు.

'పతాభి'తోనే అంతరించింది :—'ఫిడేలు రాగాల డజన్'లో ఫ్రాయిడ్ 'సెక్సు' సిద్ధాంత ప్రోద్బలమే ఉద్వేలముగా కనిపించుచున్నది. 'కామ' ప్రాధాన్యము స్ఫుటముగాగల అతి నవ్య కవితాసంపుటి ఇది. ఈ సంపుటిలో ఒకటి రెండు గేయములలోతప్ప, మిగిలిన తొమ్మిది పది గేయములలో కామోద్రేక నగ్నప్రకటనమే ప్రధానముగా కన్పించును. ఈ సంపుటికి చలం వ్రాసిన ప్రశంసాగేయమున తాను 'ఈ పొద్దుగాటిపాటల్లో చిత్రవిచిత్రాలు ఐనట్టిభావాలు ఎన్నో వాడి అయినట్టి కొనగోళ్ళతోడ చురుకుమనునట్లు పెట్టిన చక్కిలిగింత షోకు ననుభవించి'నట్లు చెప్పబడినది. ఈ ప్రశంసలోనే కావ్యవస్తువు సూచితమైనది. భావకవుల అమలినశృంగారమును, లలితసంయోగ భావమును త్రోసిపుచ్చి యీ కవి కేవల కామోద్రేకప్రధానమైన ఆంగికశృంగారము నభివర్ణించినాడు.

కవీశ్వరులఖండముగా వినుతించిన చంద్రబింబము తనకు నచ్చదని, 'నాగరికకన్యల' పొడరు పూయబడిన ముఖములను' చూచినచో తనకు నోరూరునని, ఆ ముఖములను

'మా కళ్ళ పిడికిళ్ళతో గట్టిగాపట్టి
తిండిబోతుల్లాగ తినివేస్తాము'

అని యన్నాడు. కన్నులతో-చూపులతో-ముఖలావణ్యమును గ్రోలుట ప్రాచీనకవుల-భావకవుల సంప్రదాయము. దాని నీకవి యిట్లు వికారమొనర్చెను. 'మరీనా' అను శీర్షికతో మెరీనాబీచిలో విహరించు 'హంగ్రీకనుల' గల జవ్వనులను వర్ణించుటతో తృప్తిపడక, రోడ్డుమీదగల మోటారు కారులుగూడ 'ఉబ్బుకొనివచ్చే నెక్సు' అపీలుగల అమెరికన్ స్త్రీలవలె నున్నవనెను. 'సీత' అను గేయములో కవి ప్రేయసి 'సీత'. రామయ్యకు సతిగా నుండుటకన్న రావణుని ప్రియురాలిగా నుండుటయే తనకిష్టమని ఆమె యనును, అప్పుడు కవి తాను రావణుడనై, 'పది మూతులతోను, నీ పెదవులను, మృదుశరీరమును, వదనమును అదుముతా'నని యనును. ఈ అసురభావన కామోల్బణజనితమే కదా!

'బోగందాన' అను గేయము సమాజముపై కవి విసరిన పరిహాసచంద్రహాసము బోగము చాన ముసుగులేని నిష్ఠురసత్యమని. పూజారులు యోగులు పతివ్రతలవలె వెలికి కనిపించు సతులు నాటకమాడు సతులు నాటకమాడుచున్నారని యెత్తిపొడిచి కవి సంఘములోని కుళ్లును బయటపెట్టినాడు. ఇంతటి సాంఘికప్రయోజనమున్న గేయములోగూడ బోగమువానల 'చనులు బూందీపొట్లాలవలె' ఊగుచున్నవని కవి అనవసరమైన ఆంగికవర్ణన పాలైనాడు.

'నవ్యస్త్రీ' యను గేయములో నవ్యస్త్రీ కుచయుగళము స్వర్గద్వయమని, తాను వాని నడుమ ఊగాడు పార్కర్‌కలముగా మారిపోయిన బాగుండునని, నవ్యస్త్రీమీద చూపులు నిలుపుట యనగా 'డిలక్స్ కుషన్ సోఫాల' మీద నట్టుండునని వస్తువైచిత్ర్య ప్రవాహమునబడి కామశృంగారమునకు దాసుడైనాడు.

'కామాక్షి కోక' యన్నరచన నగ్నశృంగారమును చిత్రించుగేయము. కవి 'కామాక్షి' యను పేరుగల ఒక కామాక్షికి ఆమె జన్మదినసందర్భమున కోకను సమర్పించినాడు. ఆ పిమ్మట కామాక్షి సమస్తాంగముల నా కోక యేవిధముగా ఆలింగనము చేసికొన్నదో, కామాక్షీకవుల సంయోగసమయమున తనకు (కోకకు) గలిగిన యనుభూతులేవో దాని స్వగతరూపమున పచ్చి పచ్చిగా ఉల్లేఖింపబడినది. ఈవిధముగా పైని పేర్కొన్నగేయములన్నియు పాళవిక శృంగార క్రీడలకు, అసంపూర్ణ కామవాంఛలకు పతాకలవంటివి, ఈ ధోరణి పతాభితోనే అస్తమించుట తెలుగు కవితలోని ఆరోగ్యవంతమైన లక్షణములలో నెన్నదగినది.

నగరజీవిత చిత్రణము.—టి. ఎస్. ఇలియట్ ప్రభావముతో తెలుగులో పతాభి....మున్నగు వారు నగరజీవిత చిత్రణము ప్రారంభించిరి.

తెలుగు ప్రబంధములలో పురవర్ణన సంప్రదాయమున్నది. అది యష్టాదశవర్ణనలలో ఒకటి. అయినను మనప్రబంధకవులు పురములను వర్ణించునప్పుడు, వానిలోని అంబరచుంబి సౌధములను, పాతాళమునంటు అగడ్తలను, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాది చతుర్వర్ణము లను, వేశ్యలను, పుష్పలావికలను వర్ణించిరే కాని పురములలోని ప్రజలజీవితములపై తమదృష్టిని

కేంద్రీకరించలేదు. ఆముక్తమాల్యద యిన్నిగు ఒకటి రెండు ప్రబంధములలో ప్రజాజీవిత చిత్రణ మున్నను అది రాశికి వచ్చునది కాదు. పాశ్చాత్యుల యేల్బడితో ఆధునిక విజ్ఞానఫలితముగా మన దేశములోని నగరములస్థితి మారిపోయినది. నగరజీవితము యాంత్రికతా వలయములోపడి గుడు సుల్లు తిరిగినది. ఇలియట్ క్షోభపడినట్లుగా భౌతిక సౌఖ్య లాలస పెరిగిపోయినది. కృత్రిమతకు పూజ్యత యేర్పడినది. నగరజీవులు కాలమునకు బానిసలై పోయినారు. వారి బ్రతుకులను గడి యారములే నడిపించసాగినవి. నగరజీవితములోని యీ కృత్రిమత్వమును అతి నవ్యులు చమ త్కారముగా వెల్లడించినారు. మద్రాసు నగరములోని చంద్రునిచూచి పఠాభి,

'తగిలింపబడియున్నది జాబిల్లి,
చయిన బజారు గగనములోన'

అని వాపోయినాడు. రంగురంగుల ఎద్యద్దీపముల ముందు శశి వెలవెలబోవుట గమనించి,

'కనిపిస్తావు నీవు, స్పన్సర్సు కంపనీ
చేక యయిటవేసులోకి
దారితప్పి ప్రవేశించి
బందరాడుచున్న చరిబేని గ్రామస్తుల్లాగ'

అని చమత్కరించినాడు. నాగరక ముదిరిన వ్యవస్థలో చంద్రుడు మున్నగు నిసర్గ రమణీయము లైన వస్తువుల కెట్లు విలువ తగ్గిపోయినదో కవి పై పంక్తులందు ధ్వనింపజేసినాడు. ప్రాచీనులు వర్షర్తువును వర్ణించిన విధము వేరు; అతి నవ్యకవి చిత్రించిన తీరువేరు. పఠాభి మహానగరముపై వాన కురిసినప్పటి వృశ్యము నీరీతిగా వర్ణించినాడు.

'మహానగరముమీద మబ్బుగమి గర్జిస్తున్నది
దేవుని ఏరోప్లేనుల్ భువికి దిగుచున్నట్టుల'

జలదగర్జను పర్జన్యుని రథచక్రఘోషయని ప్రాచీనులు వర్ణించగా పఠాభి 'దేవుని ఏరోప్లేనులు' దిగునప్పటి ధ్వనితోపోల్చి ఆధునికత ప్రదర్శించినాడు. ఉదయము పదిగంటలకు వర్షము ప్రారంభమైనది. ఆఫీసునకుపోవు సమయమైనది. ఆ స్థితిలో ఉద్యోగికి తన పై అధికారి జ్ఞాపక మునకువచ్చి 'పోకుండిన నా బాస్ మేఘంలాగ ఉరంతాడు' అనిభయనుకొన్నట్లు పఠాభి చిత్రించి నాడు. 'పోలీస్' వానిపై వ్రాసినగేయము నగరజీవితచిత్రణకు చక్కని యుదాహరణము. ఆధునిక పరిపాలనావ్యవస్థ ఫలితముగా గ్రహించిన వస్తువిది. నగరములోని 'చీలుదారులలో' నిల్చుండి త్రోవ చూపించు పోలీసుభటుడు 'భరతనాట్యం బాడుచున్న....నటర్షి చూడామణి'వలె కన్పించు చున్నాడట. అతడు

'బల్బు హారన్లు తాళంతోడి
యలక్ట్రిక్కు హారన్లు రాగానికిన్ని
మోటారు సైయికిళ్ల మృదంగానికిన్ని
అనుగుణ్యంగా వర్తిస్తుంటాడు.'

భూ విక్షేపముచేతనే బండ్లను బలవంతముగా నడుపగల సామర్థ్యముగల 'పోలీసుభటుల్జి చాలా నేను స్తుతిచేస్తాను' అని యన్నాడు. ఇవిగాక పఠాభి మద్రాసులోని రోడ్లను, దుకాణములను, మెరినా బీచిని, హోటళ్ళను, బాల్‌రూం నృత్యములను వస్తువులుగా తీసుకొని నగరజీవితమును చిత్రించినాడు. పఠాభి....ప్రభృతులు నగరములోని మధ్యతరగతి మనుష్యుల బ్రతుకులను చిత్రించుటకన్న, నగరములోని కృత్రిమ వాతావరణములోని కుళ్లునే అధికముగా బయటపెట్టుటకు ప్రయత్నించినారు.

వైచిత్రీప్రియత్వము :— అతి నవ్యకవులకు వైచిత్రి ధ్వజము వంటిది. వీరు హృదయమునకన్న మెదడుకే అగ్రస్థానమిచ్చిరి. భావనకన్న ఊహింపులకే ప్రాధాన్యమిచ్చిరి. అందువలన క్రొత్తదేదోచెప్పి పాఠకులను విస్మయ విద్యుత్తాడితులనుగా చేయవలెననుకోరిక వీరి రచన లన్నిటిలో కనిపించుచున్నది. అందుకు వారు వస్తువరణములో, భావవ్యక్తీకరణములో, పద ప్రయోగములో, ఛందస్సులలో వైచిత్రికొరకు ప్రాకులాడిరి. 'కవిత్వ బ్రహ్మస్వలిపి'ని ప్రవేశపెట్టుటకు ప్రయత్నించిరి. పఠాభి 'నవ్యశ్రీ', 'పోలీసు', 'జాబిల్లి' మున్నగునవి అతి నవ్యకవుల వస్తువైచిత్రికి ఆదర్శప్రాయములైన నేయములు. ఎర్రాప్రె ఈ మార్గమున ఆరుద్ర ప్రభృతులా యదేచ్ఛముగా సంచరించినారు.

వ్యక్తీకరణ వైచిత్రి :—చెప్పవలచుకొన్న విషయమును భావనాబలముతోగాక ఊహాలంబనముతో చెప్పుట, ఆ చెప్పెడిరీతి సూటిగా హృదయమునకు హత్తుకొనునట్లు కాక మేధకు గిలిగింతలు పెట్టునట్లుండుట అతినవ్యులు సాధించిన ప్రత్యేకత. దీనినే నేను వ్యక్తీకరణ వైచిత్రి యనుచున్నాను. ఈ వ్యక్తీకరణ వైచిత్రి నూతనతాప్రీతివలన వచ్చినగుణమే. భోగమువాన సంఘములోని కొందరు వ్యక్తుల కామవాంఛను దీర్చుసాధనము. కాని ఆమెకు సంఘములో విలువలేదు. ఈ విషయమును దృష్టిలో పెట్టుకొని పఠాభి

'ఓ భోగంవానా : నీవు
సంఘానికి వేస్టుపేపరు వాస్కటువా'

అన్నాడు. వక్రోక్తిద్వారా, ఆధునిక పదజాలముద్వారా కవి వైచిత్రి సాధించినాడు. ప్రాచీదిశలో ఉదయించిన సూర్యబింబము 'ప్రవాల రేజరు నిసినల్లని చీకట్లగడ్డంబును షేవ్‌జేయన్ పడిన కత్తి గాటువ'లె కనిపించినదని అన్నాడు. ప్రభాతమును రేజరుతో పోల్చుట చీకట్లను గడ్డముతో పోల్చుటలోని వైచిత్రి ఆధునికకాలములోని పదజాలమువలన సాధింపబడినది.

శబ్దవైచిత్రి :—తెలుగులో శబ్దములద్వారా గారడీలుచేసిన కవులలో పఠాభి ప్రథముడు. 'హైహీలుయూన' వంటి కొత్తసమాసములనే సృష్టించినా డీతడు. ఇంగ్లీషుపదములను గ్రుమ్మరించిన తొలి కవియును ఈతడే. ఇంగ్లీషుమాటలకు తెలుగుమాటలకు సంధికార్యము నిర్వర్తించిన దీతడే. catch+చేయ అను మాటల నీతడు 'క్యాజ్జేయ' అనెను. మద్రాసు+సిటీ అను మాటలను సకారాంతశబ్దము తర్వాతవచ్చు సవర్ణమునకు జరుగు సంధికార్యమును దృష్టిలో పెట్టుకొని 'మద్రాస్సిటీ' యని ప్రయోగించెను. 'దుస్సాధ్య కాంపిటీషను' వంటి మిశ్రసమాసములు

సృష్టించెను. మౌనంగా అనుటకు 'మవునంగా' అని విడదీసి వ్రాసెను. శాకాహారులకు 'శాఖాహారు'లని ప్రయోగించెను. పఠాభి చేసిన శబ్ద చమత్కారములకు 'ఫిడేలురాగం' అను గేయము చక్కని నిదర్శనము. ఇందులో అతడు మామూలు వర్ణక్రమమును మార్చివేసెను. 'ప్రేమికులు' అనుటకు 'ప్రేమికులు' అని, 'అన్యోన్యము' అనుటకు 'అన్యోన్య'మని, ప్రశ్నించినది అనుటకు 'ప్రశ్నించినది' అని అక్షరములను చీలదీసి ప్రయోగించెను. చిత్రగుప్తలో ప్రచురించబడిన గేయమున పఠాభి అచ్చులో ఈ చమత్కారము చేసినాడు.

'అడ్డము తిరిగెను [illegible]
తలక్రిందు లైనది [illegible]'

భావమున కనుగుణముగా అచ్చులో మార్పుచేయుట దీనిలోని విశేషము. ఇది ఒకవిధముగా ఇ. ఇ. కమ్మింగ్స్ ప్రభావముగల పోరడియే..... ఇవిగాక అతినవ్యులలో కొందరు 'జీవన అశ్వము' అనుచిత విసంధులను, 'అయస్కాంతించు' వంటి సరిక్రొత్త క్రియారూపములను, లెక్కలేనన్ని మిశ్రసమాసములను బుద్ధిపూర్వకముగా ప్రయోగించినారు. విమర్శకులు కొందరు ఇది వ్యుత్పత్తి దారిద్ర్యమువలన సంక్రమించిన దోషమని భావించిరి. కాని వీనిని వైచిత్రీ ప్రియత్వమను మైకములో పడిపోయి విశృంఖలముగా చేసిన ప్రయోగము లనవచ్చునేమో?

చందోవైచిత్రి: అతి నవ్యులు ప్రధానముగావాడిన ఛందస్సు వచనగేయము. కొందరు మాత్రాఛందస్సులనుగూడ వాడిరి. వృత్తములను వృత్తములని పేర్కొనకుండ ప్రయోగించుట వీరు చేసిన చమత్కారము. పఠాభి 'సర్కసులు' అను శీర్షికతో 'తేలిక లతాంతముల తూలికలు వ్రాయు విధి' యను రీతిలో లయగ్రాహి రచించినాడు....వృత్తములను చమత్కారముకొరకు ప్రయోగించి, మాత్రాచ్ఛందస్సులను కొంతవర కాదరించి, వచనగేయమును జవనాశ్వమువలె, మత్తేభమువలె, కురంగివలె, సివంగివలె బహురీతులలో నడిపించినారీ అతి నవ్యులు. వచన గేయము వీరి సృష్టికాదు. దానికి కవికొండల, మల్లవరపు, పఠాభి, శిష్ట్లా ప్రభృతు లెన్నడో పాదులు తీసినారు....పఠాభి 'ఫిడేలు రాగాల డిజన్' లోని గేయములన్నియు వచనగేయములే. కాని కృత్రిమ గ్రాంధికరూపములను చేర్చుటవలన, అంతర్లయను పాటించక ఒక్కొక్కమాటు ఉద్ద వచనపుతుంటలనే చేర్చినందున, ఇవి ప్రామాణికమైన వచనగేయము లనిపించుకొనలేదు.

సంప్రదాయ ప్రభావము:—అతి నవ్యకవు లెంతగా నియమోల్లంఘనముచేసి తెలుగులో పాశ్చాత్య కవితాధోరణులను దిగుమతిచేసినను పూర్తిగా సంప్రదాయమునుండి విడివడినవారు కారు.

వచనపద్యాలనే 'దుడ్డుకర్రల్తో పద్యాలనడుములో విరుగడింతా' నని దారుణప్రతిజ్ఞచేసిన పఠాభి సైతము సంప్రదాయప్రభావమునుండి విడివడలేకపోయినాడు. ఇతని 'మృణాళిని' అన్న గేయము అనంతరప్రబంధకవుల చిత్ర కవిత్వధోరణిని స్ఫురింపజేయును.

'మృణాళినీ: నీ చూడ్కులు చంద్రకి
కణాలనీ: నీతోనుండుగంటలు

ఋణాలనీ: నీ నవ్వులు తాపహా
రణాలనీ——'

గేయములో నున్నదనుటతప్ప 'హాయను....తన యాయను' వంటి వచ్యములకు దీనికి భేదము లేదు. 'ఫిడేలు రాగాల డజన్' లో ప్రధానముగా పాశ్చాత్యవాసనలే గుబాళించినను 'దాన ల్తోడ పోసినట్లుం గురిసేటి....వాన' యన్నప్పుడు కుంభవృష్టి స్ఫురించును. రంగురంగులచీరలు ధరించిన నాగరకస్త్రీలు 'వికసితలతాకుంజాల్లాగా' కన్పించుతురన్నభావముపై సంప్రదాయముద్ర స్పష్టముగా గోచరించును.

....అత్యంత వినూత్నప్రయోగములతో ఆంధ్రకవితాలోకమును సమ్ముగ్ధమొనర్చిన.... వఠాభి ప్రభృతులగొంతులు ఆ తరువాతికాలమున చాలవరకు మూగపడిపోయినవి. అబ్బూరి ఛాయాదేవిగారు ప్రచురించిన 'కవిత' అనుపేర రెండు సంపుటాలలోని వఠాభి 'యాత్రాచ్ఛంద స్సు'లు ప్రత్యేకత కలవి. 'సిలోను పిల్ల', 'స్కాచి పిల్ల', 'హోల్యా', 'చయినా యువతీ' అను శీర్షికలతో తనకు అజ్ఞానజమైన శబ్దార్థ వైచిత్ర్యము ప్రదర్శించినాడు. 'స్కాట్లాండు సరోరుహాక్షి: నీదు సోయగమ్ము సాక్షి కన్నుగుట్టు నిన్ను జూచినంత. త్రాగినట్లు స్కాచి' అన్న పోరణిలో గిలిగింతలుపెట్టు విచిత్ర కవిత్వమిది.

——[ఆధునికాంధ్ర కవిత్వము (సంప్రదాయములు; ప్రయోగములు). తీసిస్ గ్రంథం. 1967.]

ఈ ('ఫిడేలు రాగాల డజను' లోని) మార్గం భావకవిత్వం కాదని యీన (వఠాభి) కంటే కిగా చెప్పాడు. వందనాలు: కొన్ని కొత్త 'పాషన్లు' తెచ్చిపెట్టాడు చూశారా?

'క్రాస్వర్డు ఫజిల్సు లాగున్న
ని కన్నులను సాల్వ్చేసే మహాభాగ్యం
ఏ మానవునిదో కదా:'

ఇది 'నజానే భోక్తారం కమిహాసముపస్థా స్యతివిధిః' అనే కాళిదాసు వాక్యాని కను వాదం. ఇలాగే కొత్త కవిసమయాలు కల్పనలు:

'ఓ బోగంచానా: నీవు
సంఘానికి వేస్లుపేపరు బాస్కటువా:'

ఈన చేసినపనిలో వక భేదముంది. ఇంగ్లీషుపదాలను తెనుగులిపిలోనే రాశాడు. ఈన ఎట్లారాశినా అదగడానికి వీల్లేదు:

'ఫిడేలు రాగం' అనే ఆఖరిగేయంలో అచ్చుపద్దతి— 'tricks with in-offensive print.'

'అన్యోన్యమగు దమ్పతులుకూడ'
'మ్యారేజ్జేసుకొన్నావుగదా: స్వీట్‌హార్ట్'

అచ్చుకూడా మామూలు పనికిరాదన్నమాట కొందరికి: ఈగ్రంథకర్తగారు మొదట మొదట మృణాళిని రాసినప్పటి 'పల్లాభి'గా వుండి నవ్వుల్లో నవ్యుడై 'పతాభి' అయినాడు. ఈ 'వచనపద్యాల సంపుటి'-'ప్రతిభ' పత్రికవారే దీన్ని చూచి దిగ్భ్రమ చెందారు:

—['నవ్యాంధ్ర సాహిత్యవీధులు', హైదరాబాదు ఆంధ్రసాహిత్య పరిషత్ ప్రచురణము (1942)]

*

కె. వి. రమణారెడ్డి

'నాకు శ్రీశ్రీ కవిత్వభిక్ష పెట్టాడనుకుంటున్నారు లోకులు. కాని, నిజానికి నా కవిత్వదీపం వెలిగించింది పతాభి. ఆయన పాటలు విని, అలాంటివే నేనూ కట్టాలని మోజుపడ్డాను' అని ఒక బహిరంగసభలో ఆరుద్ర ఇటీవల ప్రకటించారట. కవిగా ఆరుద్రను లోకప్రసిద్ధుణ్ణి చేసేందుకు శ్రీశ్రీ పాటుబడి ఉండవచ్చు. కవిగా ఆరుద్రను మలిచింది ఎక్కువగా పతాభి.

ఒకప్పుడు పతాభి పేరు అతి నవ్యతకు మారుపేరు. 'అతి నవ్య కవిన్నేను' అని ప్రారంభించగలిగిన ఈ కవికుతారం పద్యాల నడుములు విరుగదన్న భీనుకొంది. నారాయణబాబు రావణాబాంబై నాగరికతమీద పాషాణవర్షం కురిపించేవేళ, పతాభి నాగరికతమీది కాగితాల అమ్ములు ఎక్కుపెట్టసాగాడు. ఆధివాస్తవకవియొక్క వ్యక్తి లోకంతో వికటించి స్పర్ధించి వైదొలగి చనినప్పుడు, పతాభి కవియొక్క వ్యక్తి పరమనిరంకుశమై, ప్రభువై, కిందుపడిన లోకంమీదుగా నితారుగా నిల్చింది. భావంలో అధివాస్తవికత కలిగించిన కల్లోలంనుంచి బయల్దేరిన అభావం, పతాభిలో శరీరి కాగలిగింది, భావకవిని కాను నేనహంభావకవిని - అని తానే చెప్పలేదా?

సమాజం వలయంలో కవి వ్యక్తి కేంద్రబిందువై ఎప్పుడు, అంచులలోతప్ప నట్టనడుమ కవిత్వానికీ, సమాజ తత్వానికీ సంయోగం లేనప్పుడు, ఆత్మాశ్రయకవిత్వం వెలువడింది. సామా

జిక చింతనమే రూపుమాసి, కవి వ్యక్తి ప్రతిఒకటీ ఒక్కొక్కవలయమై ఈ వలయాల కూడిక లోనే సమాజచిత్రం తయారైనప్పుడు, అహంభావకవిత్వం వెలువడింది. అహంకారం అహం భావమంత ప్రమాదకారి కాదు. ఒకటి, పరులతో ఘర్షించనైనా ఘర్షిస్తుంది. మరొకటి, తననే తప్ప తదితరులను గుర్తించదు. ఒకటి అరణ్యం. అందులో మానవుడు మృగాల పజ్జనైనా బతుకుతాడు. రెండవది శ్మశానరాజ్యం. అందులో మానవుడు మహాకాలుడై విహరిస్తాడు. ఆత్మాశ్రయకవిత్వంలో ప్రేమ అనే ఛద్మవేషం ధరించి కామం తిరుగాడుతుంది. అహంభావ కవిత్వంలో, కామం పట్టపగ్గాల్లేకుండా ప్రరంకెవేస్తుంది. అంకుశంలేని క్రియాపదాలు, విభక్తులు, ఆత్మాశ్రయకవిత్వంలో కనిపించవు. 'నీవు' అనే అంకుశాన్ని ఆత్మాశ్రయకవి, భయాసహ్యాలతో నైనా దర్శిస్తూనేవుంటాడు. అక్కడ 'నీవు' తెరమరుగులోనైనా ఉంది. ఇక్కడ అహంభావ కవిత్వంలో 'నీవు' కు అభావమే ఎదురౌతుంది.

ఈ విపరీత వ్యక్తివాదం పతాభిలోనేగాదు, పాశ్చాత్యసంపన్న యువకులలోగూడా భానించి నట్లు రోజర్ గరాడీ రాసిన 'లిటరేచర్ ఆఫ్ ది గ్రేట్‌యార్డ్'లో మనం చూడగలం. నీ ముందు షడ్రసోపేత భోజనం అమర్చిన విస్తరి. కాని నీకు లిండిలో వెగటు కొట్టింది. ఏ తిండితో? ఏర్పాటుచేసిన తిండితో, నీ క్కావలసింది అప్రయత్నంగా లభించే తిండి. సిద్ధాన్నమైనా అది చూష్యమే; పాయసమైనా విషతుల్యమే. నీ క్కావలసింది వేట తిండి. నీ వడక్కముందే సన్నిధిలో నిలిచే నవ నిధులున్నాయి. కాని ఎవరి క్కావాలి? నీ క్కావలసింది సాదాతనం. జయంతుడు మాసినతలతో కనిపిస్తే ఎంత నిరాడంబరుడు అంటాం. కుబేరుడు మాసిన వుడుపులుధరిస్తే ఎంత సరళవర్తనుడు అంటాం. మనకేం తెలుసుగనక వాళ్ళబాధ! ఐహికా వాళ్ళు సిరితో విసిగి పోయారు. తృప్తితో విసిగిపోయారు. అనుభవదాహం వారిని పెద్దమ్మ ఇంటికి లాగివేసింది. ఆనందతృష్ణ వారిని సానికొంపకు చేరవేసింది. ఈ సంపన్న యువకుల విసుగుదల (బూర్జువా బోర్డమ్) నుంచే, అభావ, అహంభావ కళారూపాలు వెలువడినై.

పతాభిగారి 'పిడేలు రాగాల పజనే' లోగూడ, ఈ విసుగుదల ఐహికార్యలంపటత్వంగా కనిపిస్తుంది. ఇది, అది, ఇంకొకటి. ఇక్కడ, అక్కడా, ఇంకొక కడ. చలనమేగాని నిలుపు లేదు. గవేషణమేగాని ఇష్టఫలసిద్ధి లేదు. తృష్ణేగాని తృప్తిలేదు. ఉన్నది సరిపోదు. లేనిదే కావాలి. ఉన్నదానితోనే ఈసడింపు, లేనిదానితో లగనివలపు. అందుచేతనే కావ్యంలోగాని, కావ్యభాషలోగాని, 'నిత్యనవీనత', 'అపూర్వత', లక్ష్యమౌతుంది. 'వైచిత్రి', ఆరాధ్యమౌతుంది. భాష నాజూకుగా లేదు కాబట్టి, అవసరంకొద్దీ కాకుండా, నాజూకుకోసం ఇంగ్లీషుపదాలను తెచ్చి తెలుగుపదాలకు లోకలు తగిలించు. సాంప్రదాయికభావం కిట్టదు కాబట్టి, అరువుతెచ్చుకొని సొంతపరచుకొన్న నవీన పాశ్చాత్యభావాలను దేశవాళీ జనబాణీ భావాలకు ఎరువుపెట్టు. 'తమతమ నెలవులు దప్పిన' వస్తువులు శోభాదరిద్రాలు, ఉపయోగశూన్యాలు, అనర్థదాయకా లౌతాయని విస్మరించు.

నగరజీవితం ఎన్ని అరలున్న బోను? ఎన్ని అంతస్తులున్న మేడ? అహంభావకవి వీటి నన్నిటినీ చూశాడా? అతని అనుభవం సమగ్రమా? అనుంగళంలో మంగళాన్ని, దారి

ద్రయంలో దీక్షాసంకల్పాన్ని, నిత్యక్రమలో గౌరవాన్ని, పడుపువృత్తిలో కన్నీళ్ళ జాలాను గమనించాడా? జీవితాన్ని ఒక కోణంనుంచిమాత్రమే చూడగలిగాడు. చీకటిలో చీకటేగాని, వెలుగు రేక కనిపించలేదు. వెలుగులో వెలుగేగాని, చీకటిపోగు కనిపించలేదు. బందిఖానాయేగాని, విడుదల లేదు. అరణ్యమేగాని, నిష్క్రమణమార్గం లేదు. పుండుమీది ఈగవలె, పుండు గుచ్చిగుచ్చి రసికను పీల్చి హాయ్! హాయ్! మనడమేగాని, దానిని కడిగి, కోసి, మందుపూసి, కట్టుకట్టడం మాన్పు జూడడంలేదు. కాబట్టి కవి ధర్మానికి అతగాడు రాజీనామా చేశాడు. అమంగళాన్ని, వికారాన్ని, మనస్తాపాన్ని చిత్రించేటప్పుడు. దానికి రంగు ఎక్కువపూసి, దానిని ఆకర్షవంతం చేస్తే, ఫలితం ఏమిటి? నరకమే స్వర్గంగా మోహింపజేస్తుంది. దుర్గుణమే పటుతరంగా గుప్పెట్లో జీవితాన్ని నొక్కివేస్తుంది. వ్యసనం నాజూకౌతుంది. ఇంద్రియాలు మనస్సును శాసిస్తయి. ప్రపంచం మానవాధీనంగాక, మానవుడు పంచభూతాల బందీ అవుతాడు. కాబట్టి 'నవీనత' మారువేషం ధరించిన ఆదిమత కాగలుగుతుంది. మనిషి దైవసన్నిభుడు కాగోరుతున్నాడు గాని, రెండువేలయేళ్ళుగా నడిచివచ్చిన రాచబాట నిడివిని కొలుస్తూ తిరిగి ఆదిమ అరాజక ఆరణ్య జీవనానికి పోగోరటం లేదు. అహంభావకవి ప్రతి ముందడుగులోనూ కాచుకొని ఎన్నో ప్రపాతాలున్నయి. అతను వేసే ప్రతి పైఅడుగులోనూ వేచి ఎన్నో అధఃపతనాలున్నై. అతనికి పతనమే ఆరోహణం, తిరోగమనమే పురోగమనం, వ్యసనమే ఫేషన్, వికల్పమే కల్పం.

పతాభి చాల గడుసైన కవి. ఆరుద్ర అతనికంటె గొప్ప. కాని, గడుసుదన మొక్కటే కవిత్వమౌతుందా? కవిత్వం ముఖ్యంగా హృదయవ్యాపారం. మెదడుకూడా పని చేయవలసిందే. చెప్పేదానిని చమత్కారంగా వీలైనంతపరోక్షంగా చెప్పవలసిందే. నవీనజీవితంలోని వాస్తవాలను అలంకారాలుగా ఉపయోగించవలసిందే. కాని, ఉద్రేకాలకు అతీతమైన ఉద్దమహాభావాల పేర్పు కాగూడదు కవిత. అది 'కదిలేదీ కదిలించేదీ' కావలసినపుడు, తానుమట్టుకు కదిలి అవతలివారిని కదిలించలేక పోగూడదు. పతాభిలోనూ, ఆరుద్రలోనూ ఈ ఉష్ణ మనోవిలసనమేగాని, హృదయప్రచాలనం దాదాపు లేదనే చెప్పాలి. ఫోటోగ్రాఫరు వ్యక్తిప్రతిభ నాశ్రయించుకొని, వాస్తవాన్ని కళాత్మకంగా చూపగల పోటోలవంటివేగాని, వాళ్ళ రచనలు గాఢమైన వర్ణాలను తేలిక రంగులతో కలగలిపి, అంతరాలుచూపి, స్ఫుటాస్ఫుట వర్ణవిన్యాసంద్వారా, ఒక దృశ్యాన్ని హృదయంలో తాపగల వర్ణచిత్రాలు కావు. 'ఎయ్యది హృద్యమపూర్వం బెయ్యది' అనే పద్యంలో, అపూర్వత మాత్రం సిద్ధించి హృద్యత లోపించిన రచనలు.

ఎందుచేతనంటే, వర్ణించేవస్తువుతో వారికి హృదయసామీప్యం తక్కువ. ఉదాహరణకు, ఒక ఆంగ్లో-ఇండియన్ అమ్మాయినే తీసుకోండి. సినిమాహాల్లో తొమ్మిదణాల సీటుకు ప్రలోభపడుతున్నదంటే ఆ అక్కరలబతుకు మన కళ్లకు కట్టవచ్చు. కాని ఈ సహాయంచేసిన యువకునికి కృతజ్ఞతాసూచకంగా, తన శరీర తలాన్నంతా పరిశోధనకు సమర్పించుకొంది అన్నప్పుడు, ఆ అమ్మాయిమీద కోపానికి బదులు జాలి కలుగుతుంది. కాని, ఆ యువకుడిమీదనో? ఆ భావాన్ని నిర్వచించలేము. అది వట్టి కోపం కాదు. అతను షోదా కాదు, సంస్కారి, విద్యావంతుడు. ఇటువంటి తొమ్మిదణాల సీట్లు రోజుకో తొంభై ఇప్పించగల శ్రీమంతుడు. అయి

సప్పుడు, ఆతనిమీద మనకు అసహ్యం కలుగుతుంది. అతనితోగాని, అలాంటివారితోగాని, సాహచర్యం, సహజీవనంకూడ అవాంఛనీయ మౌతాయి. ఆ అమ్మాయి అక్కరను ఎంత గొప్ప ప్రయోజనంకోసం వినియోగపెట్టుకున్నాడు ఈ దాత: బాధలు తొలగించడం కాదు అతని పని, బాధలు వీలుగా సుఖం పొందడం. అతను కవి అయితే, బోద్ధ కానేకాడు. అతనినుంచి నేర్చుకోవలసిం దేదీ లేదు.

ఈ మన సత్వం ఒక వ్యాధిలక్షణం. ఆ వ్యాధికి జన్మదాత, హెచ్చు లొచ్చులు హస్తిమ శకాంతరంగావున్న వర్గసమాజం. పనిపాటలులేని సోమరి శ్రీమంతులు, వనిలో అచ్చుబాటులేని దరిద్రులు. 'అలకాపురానికీ, అలగాజనానికీ' నడుమ జరిగే ప్రత్యక్ష పరోక్ష స్పర్ధలో కవి ఏదో ఒక పక్షం కాక తప్పదు. కాని, అహంభావ కవి నిష్పాక్షికుడు: పక్షాతీతుడు. కాబట్టి వాస్తవ ప్రపంచానికి కట్టుబడని శుద్ధ స్వేచ్ఛాజీవి. తన కొక్కడికే తాను బానిస. తనలోని మంచితనానికి మాత్రం కాదు. తనలో పేరుకొనిపోయిన జిడ్డువంటి అసంయమిత క్షుద్రోద్రేకాలకు బానిస.

—['విశాలాంధ్ర' పత్రిక, 1961 (?): 'అక్షరతూణీరం' సాహిత్యోర్షిక క్రింద 'నగరం పిడేలు పాటలో రోగాలరాగాలు' అనే వ్యాసం.]

*

ఆరుద్ర

....1947 ఉదయించగానే మదరాసులో పెద్ది సాహిత్యతిరుణాల జరిగిందన్న భోగట్టా.... శ్రీశ్రీగానీ, నారాయణబాబుగానీ, పఠాభిగానీ ఆ సభల్లో లేరు. వీళ్ల ముగ్గురే ఆనాటి అతి నవ్య కవులకు ఆచార్యులు, ఆరాధ్యులు.....శ్రీశ్రీ ప్రచారం చేసిన మాత్రాఛందస్సులూ, పఠాభి దిమ్మరించిన వచనపద్యాలూ. నారాయణబాబు కనిపెట్టిన మధ్యేమార్గాలూ మాకు నచ్చాయి. అప్పటికే పఠాభి తెచ్చిన మార్పులకు ప్రతిధ్వనించినట్టు....కొన్ని మణిప్రవాళరచనలు చేశారు.

1947 నాటికి పఠాభి ప్రముఖుడు. అతని కావ్యవస్తువులు అంచరికీ జీర్ణమవని వింత వంటకాలు. పఠాభి అతి నవ్యుడు. అతని కవితనిండా నాగరిక వాసనేగాని పల్లెటూరి వాతావరణం లేదు. శ్రీశ్రీ సైతం కూటికోసం గుడ్డకోసం పట్టణంలో బతుకుదామని బయల్దేరే పల్లెటూరి బాట సారుల్నే వర్ణించాడుగాని అతని కవిత్వం నగరంలోనే కాపురం పెట్టలేదు. పఠాభి అలాకాదు, నగరం తప్ప మరోటి కావ్యవస్తువు కాలేదు. అయితే అతని టెక్నిక్ చమత్కారాలకు, తిరుగు బాటు తెంపరితనానికీ విస్తుబోయిన లోకం అతనిలోని సీరియస్‌నెస్‌ని అర్థం చేసుకోలేదు. ఆధునికజీవితంలో నగరం ఒక భాగమైనప్పుడు కవిత్వంలో దానికి ఇవ్వవలసిన వాటా ఇవ్వవద్దా అని అతని ప్రశ్న.

అయితే ఆనాడు తెలుగువాళ్లు దానికి జవాబు చెప్పలేదు. అప్పుడు వాస్తవానికి తెలుగు వాళ్ళకు నగరం లేదు. బెజవాడ, వైజాగువంటివిసైతం పెద్ద పల్లెటూళ్ళే. అందుచేత తెలుగు కవులపై ఆధునిక యాంత్రిక నాగరికతా ప్రభావంతోపాటు పతాభి ప్రభావంకూడా పడలేదు. (నా ఒక్కడి మీదనే ఎక్కువగా ఆ ఇన్‌ఫ్లుయన్సు పడింది.) 1956 లో మనకు హైదరాబాదు రాజధానిగా విశాలరాష్ట్రం ఏర్పడ్డాక మన సాహిత్యజీవనంలో క్రమేణా మార్పు వచ్చింది. కుందుర్తి, తిలక్‌వంటి తొలితరం నవకవులుకూడా నగరాన్నే కావ్యవస్తువుగా తరచు తీసుకొన సాగారు. ఇరవై సంవత్సరాలకు పతాభి విప్లవం పాతబడింది. నగరం లేకపోతే ఇవాళ మనకు దిగంబరకవుల ఉద్యమం వచ్చేది కాదు.....

—['నేటికవిత్వంలో కొత్తపోకడలు'
సారస వ్యాసావళి, ఆగస్టు, 1967, మదరాసు]

*

త్రిపురనేని మధుసూదనరావు

....భావకవిత్వంమీద తిరుగుబాటుచేసిన నాటి యువకవుల్లో శ్రీరంగం నారాయణబాబు కూడా వున్నాడు. శ్రీశ్రీ, శిష్ట్లా, పతాభి.... మొదలయినవాళ్లు నాటి తిరుగుబాటుకవుల్లో ప్రముఖులు.

పతాభి నగరవాతావరణాన్ని వర్ణించడంలోనూ, విచిత్రమైన భావప్రతిమల్ని వూహించడంలో, నెక్సస్‌ను స్వేచ్ఛగా వివరించడంలోనూ కొత్తదనాన్ని సాధించాడు. వ్యక్తిగత అరాచకవాదం, 'ఆధునికత' పతాభి కవితలో కనిపిస్తాయి. ఈ కవి మనస్సులోతుల్లో ఆధారశక్తుల్ని విశ్లేషిస్తే ఆత్మాశ్రయ ఇనపకవచంలో వుండిపోయిన వైనం కనిపిస్తుంది. ఉపరితలంలో మార్పే కాని లోతుల్లో భావకవితా బిందువే. కాకపోతే కాస్త అరాచకధోరణి వుంది. అందుకే ఒక శిల్పవిధానాన్ని అభివృద్ధిచేసుకొని భావకవిత్వేతరమైన నవ్యతను సాధించిన కవిగా వీరిని పరిగణించవచ్చును.

....శ్రీశ్రీ, శిష్ట్లా, పతాభి.... మొదలయినవారు తమమార్గాల్ని తాము నిరాఘాటంగా యెన్నుకున్నారు. ఒక్క నారాయణబాబుకే స్పష్టమైనమార్గంలేదు.....వీళ్లు (శ్రీశ్రీయేతర తిరుగుబాటు కవులు?) సాధించింది వచనా కవితాప్రక్రియ ఒక్కటే....

—['శ్రీరంగం నారాయణబాబు - రుధిరజ్యోతి',
సమీక్షావ్యాసం, 1972 సెప్టెంబరు, 'సృజన'పత్రిక.]

*

విశ్వనాథ సత్యనారాయణ

పఠాభి అని ఒక కవి వున్నాడు. ఆ పేరులోనే అతని అవిణాం తెలుస్తున్నది కదా: పట్టాభి అన్నది పఠాభి అయింది. రెండు టాలా ఎందుకని ఒత్తు తా పెట్టాడు. ఆయన పుస్తకం చూడాలి. ఆయన పుస్తకంలో చివరిపాట ఉన్నది. ఆ పాటలో వర్ణక్రమం విపరీతంగా వుంటుంది. కల్కి అని వుందనుకో. నీవు లీకింద కవత్తు ఇస్తావు, ఆయన కలి విడిగా రాసి కి విడిగా వ్రాస్తాడు. ఇది సరేకాని కొన్నికొన్ని ఇట్లా వ్రాస్తే తెలుగుపద్యాలు హిందీ అక్షరాల్లో వ్రాసినట్లు ఇంగ్లీషు అక్షరాల్లో వ్రాసినట్లు వుంటుంది. అనొకమోస్తరు విప్లవం. విప్లవం అన్న తర్వాత ఇది ఔను, ఇది కాదు అన్న నియమ మెక్కడ?

'పఠాభికూడా పెద్ద విప్లవకారుడా?'

ఆయన విప్లవమంతా పూర్వ కవితాసమయాల మీద. జార్జిటౌనులో చందమామని వర్ణించాడు. వీళ్లందరూ పూర్వకవిత్వ సంప్రదాయాలమీద దాడి ఎత్తినవాళ్లు. పూర్వకవిత్వంలో చంద్రుడూ, మలయానిలం, మన్మధుడు, కోకిల వీటిని ఆశ్రయించి వాళ్ళు పద్యాలల్లుతారు. ఈ కొత్తకవులకు అవంటే ఒళ్ళు మంట.

—[తెలుగుసాహిత్యం: హేతువాదయుగం, (రేడియో ప్రసంగాలు) భారతిపత్రిక, 1962 జూన్.]

*

ఈ గ్రంథంలోని విశిష్టత, కవీ కవిత్వమూ గలసి ప్రచ్ఛన్నవేషంతో నవీననాగరికతా రంగంలో, గూఢసంచారం గావించడానికి అంగీకరించడం మాత్రమే....ఈ గుర్తించే వివేకమే ఈ కవికునూరుని 'పావురాయి పల్లీ' కవిత్వానికి శ్రీరామరక్ష.

—ఆంధ్రప్రభలో 'విశ్వం' సమీక్ష. (తేది తెలియదు)

*

....'నవ్యస్త్రీ' అనే కావ్యంలో కవి నవ్యస్త్రీని సంబోధించి ఇట్లా అన్నాడు.

క్రాస్వర్డు పజిల్సు లాగున్న
నీ కన్నులను సాల్వ్‌జేసే మహాభాగ్యం
ఏ మానవునిదో కదా:

సరిగ్గా ఈ కావ్యాలలో కవిత్వంకూడా అలాగే వుంది. అన్నీ క్రాస్వర్డు పజిల్సు. కవిత్వమే కాకుండా చివరకావ్యంలోని అచ్చుకూడా క్రాస్వర్డు పజిలుగా ఉన్నది.

యాదృచ్ఛికముగా చూచేవారికి ఈ గ్రంథము వేళాకోళముకోసము వ్రాసినదా అనిపించ ఎద్చు. కాని అది సరికాదు. ఇది ప్రయత్నపూర్వకముగా కొత్తవిధమైన శిల్పముతో వ్రాసిన కావ్యము. ఆ శిల్పస్వభావము 'ఆత్మకథ' అనే కావ్యములో కవే చక్కగా వర్ణించినాడు.

కవిపేరు నవ్యం; కావ్యాల సంపుటిపేరు నవ్యం; ఖరీదు నవ్యం (డజన్ అర్ధణాలు); అచ్చు నవ్యం; ఛందస్సు (లేకపోవడము) నవ్యం; వ్యాకరణం (లేకపోవడము) నవ్యం; అంకిత్రము నవ్యం; కొత్తరకమైన మణిప్రవాళమైన భాష నవ్యం; అలంకారాలు నవ్యం;....

శ్రీశ్రీ 'ఇంట్రో'లో 'కొత్తశక్తులు కొత్తరూపంలో సాక్షాత్కరించాలి' అన్నాడు. శ్రీ ఉమామహేశ కావ్యాలలో ఉన్నంత కొత్తరూపము ఇందులో ఉన్నది. 'ఇంట్రో' కారులు కొత్త శక్తులుమాత్రం ఈ కావ్యమాలలో మృగ్యముగా ఉన్నవి. కొత్తదనముకోసము చేసినప్రయత్నము వల్ల ఈ కవి కొంత చిత్రరచన చేయగలిగినాడు. జాబిల్లి అనే కావ్యములోమాత్రము ఈ చిత్ర రచన చిత్రత్వగుణమాత్రాన్ని కొంతవరకు దాటగలిగింది. ఈకవి అహంకారము వదిలిపెట్టక కొత్త శక్తికూడా ఉన్న కావ్యాలు ముందుముందు వ్రాయగలడనుకొంటాము. అయితే ఈకవిని అనుకరించి ఇతరులెవరైనా కావ్యాలు వ్రాస్తే వాళ్ళను విశాఖపట్టణం పంపవలసివస్తుంది.

—[ప్రతిభ సంపుటి 4 (గిడుగు స్మారకసంచిక)లో
నో. న. శ. సమీక్ష.]

*

శ్రీ శ్రీ

వఠాభి 'ఫిడేలు రాగాల డజన్' తన్ను చాలా చాలా ప్రభావితం చేసిందని ఆరుద్ర స్వయంగా ఒప్పుకొంటాడు. ఛందస్సులమీద వఠాభి కున్నంత అధికారం శిష్టాకుగాని, నారాయణబాబుకిగాని లేదు....

ఈనాడు ఆరుద్ర ముద్ర ఆంటారే అది (పోర్టరీ అనబోనుగాని) నిస్సందేహంగా వఠాభి ముద్రే. అది దాటి యిప్పటికీ యింకా ఆరుద్ర బైట పడలేదు....

—[నగ్నముని 'తూర్పుగాలి'కి
శ్రీశ్రీ పీఠిక. 17-5-1972.]

ఇంట్రో

ఒక మాటకు ఒక అర్థం. ఆదీ న్యాయం. కాని ఈ ప్రపంచంలో చూడండి: ఒక మాటకు పది అర్థాలు. ఒక అక్షరానికే లక్ష అర్థాలు. శ్రీ అనే అక్షరం, లేదా మాట. చూడండి—ఎన్ని అర్థాలో: చూ: నానార్థ నిఘంటువు.

ఇక రెండో కొసను: ఒక అర్థానికే కోటి పదాలు. ఉదాహరణ. స్త్రీ. స్త్రీ వాచకానికి పర్యాయ పదాలు ఇంతవరకు సంపుటీకరించిన శాస్త్రిగారెవరూ నాకు కనబడ లేదు.

ఈ పదార్థాల నిరంకుశత్వం భరించ లేకే నవకవి: ఒక పదం అనేక అర్థాలను అంతఃపురంలో వాచుకొనే వివాహం. ఒక అర్థం అనేక పదాలతో విచ్చలవిడిగా విహరించే వ్యభిచారం, రెండూ నచ్చవు నవకవికి.

వ్యాకరణం మాత్రం: వాక్యానికి కర్త, కర్మ, క్రియల అనుబంధం విధిస్తారు కాదూ: వీటికి నవకవి విడాకులిస్తున్నాడు. కర్త లేకుండా ఒక్క క్రియమాత్రమే నిరంకుశంగా విహరిస్తూంటే కొందరు కళ్లు

పొడిచుకుంటున్నారు. కాని కవి సర్వతో ముఖ స్వాతంత్ర్యదూత. స్వేచ్ఛాదాత. అవ్యయం అనావృతంగా ఆకాశ మధ్యంలో ఊగవచ్చును. విభక్తి విశృంఖలంగా షికారు పోవచ్చును. ప్రతిఫలం విచిత్ర సౌందర్యం.

విచిత్రమే సౌందర్యం: సౌందర్యమే విచిత్రం.

ఛందస్సుల చండశాసనానికి కూడా కాలం వెళ్లిపోయింది. కవిహృదయంలోని రాగాలాపన ఎట్టి తీగలుగా సాగితే అదే గీతానికి ఆకారం నిర్ణయించాలి. లయ గ్రాహిలో వసంత వర్ణన, మహాప్రస్థానంలో యుద్ధగీతం ఒకప్పుడు బాగానే నడిచాయి. నవకవికి అనుకరణ అసహ్యం. క్రొత్త శక్తులు క్రొత్తరూపంలో సాక్షాత్కరించాలి.

ఇపన్నీ ఋణపడిన నవకవుల తిరుగు బాటు. వారు సాధించిన ధనం ఏమైనా ఉన్నదా అని ప్రశ్నిస్తారా?

చదవండి ఫిడేలురాగాల డజన్.

మదరాస్,
ప్రమాది అధిక్షావణ
శుక్లద్వాదశి.

శ్రీ. శ్రీ.

అంకితము :

మృణాళినికి,

కాదు కళ్యాణికి;

కాదు ఇరువురికి.

అక్కడక్కడ ఈ పద్యాలలో
వచ్చునట్టి పతాభి అను పేరుగల పాత్రకు,
గ్రంథకర్తకు ఏమాత్రం సంబంధంలేదని గమనింపు:
'కృష్ణపక్షం'లోని 'కృష్ణ'కును దాని గ్రంథకర్తనామం
లోని 'కృష్ణ'కును ఏలా సంబంధంలేదో అలాగే.

25.4.95

(1)

ఆత్మకథ

11 ఎవర్నని యనుకొంటిరిరో మీరు నన్ను?
నేను పతాభిని.....
కాంగ్రెసు రాష్ట్రపతి స్థానానికోసం
బాబూ సుభాసుబోసుతో పోటీజేసి
ఓడిపోయిన డాక్టర్ పట్టాభిని
గాన్నేను, మరో పతాభిని;
అయితే అతగాడి కున్నంత
ఉపజ్ఞ నాకూ లేదని తలంపకండీ,
గాంధీటోపీ జవ్వారుజాకట్
మీసాలు లేకున్నంత మాత్రాన!
పయిజమ్మాలు వేస్తాను కాబట్టి
నన్ను మీరు పోదాయని పోషలిష్టని

తిట్టబోకండి, ప్రఖ్యాతంగానున్న
కవిన్నేను;

(3) నాకు విచిత్రంబగు భావాలు కలవు
నా కన్నులందున కైలిస్కోపులు
మయిక్రాస్కోపు లున్నవి.


4 నా ఈ వచన పద్యాలనే దుడ్డుకర్రల్తో
పద్యాల నడుములు విరుగదంతాను;

(5) చిన్నయ్‌సూరి బాలవ్యాకరణాన్ని
చాల దండిస్తాను;

(6 ఇంగ్లీషు భాషాభాండారంలో నుండి
బందిపోటుం జేసి కావల్సిన
మాటల్ను దోస్తాను.
నా యిష్టం వచ్చినట్లు జేస్తాను
అనుసరిస్తాను నవీనపంథా; కానీ

(7 భావకవి న్మాత్రము కాన్నే, నే
నహంభావకవిని.

o



తగిలింప బడియున్నది జాబిల్లి
చయినాబజారు గగనములోన; పయిన;
అనవసరంగా అఘోరంగా!
ఓహో! ఏమిటీ జీవప్రవాహం క్రిక్కిరిసిన
పిచ్చి ఉబలాటంతో క్రింద?—
మనుష్యాలు, మోటార్లు, ప్రాణాలు, యంత్రాలు
భుజాల రాసుకొంటూ, ఉన్మాదంతో
పోతూన్నవి త్రోసుకొంటూ, వొత్తుకుంటూ!
ఏమారిగూడ నీ వంక ఎవ్వరూ
కడగంటి చూపయిన పరపకోసీ శశీ!
నీ విచ్చు ఖరీదు లేని—
సుధామధుర భావంతీరేని—

మూంజూడరు, ప్రాగ రీ నాగరీకులు;
ముఖరింపుచున్నది నూ కర్ణాలలో
గుండీయ లందుగూడ, నెండి రూపాయి
ఘలంఘులా శ్రావ్యసంగీతము కర్ణ పేయముగా.
అయ్యో జాబిల్లీ ఏమి నీ జాయమానం!
నిన్ను పోగొట్టుకొన్న రూపాయలాగ నైనా
భ్రమింపరే ఎవ్వారు; నిజంగా
నీ విచ్చోట బొ త్తిగా అననసరం సుమీ
మా కళ్ళు ముడిసిపోవును యలక్ట్రిక్కు
దీపాల భాళభళ్యమ్మునకు, యలక్ట్రిక్కు
అడ్వర్టయిజుమంట్ల రంగురంగుల
కాంతి చేయు ఉన్మాద నగ్నన ర్తనమ్మునకు;
నిమిష నిమిషానికి వింతరూపాన్ని ధరించు
యలక్ట్రిక్కు బల్బు కేరులంటే
మాకు బలే సరదా. బలే గమ్మత్తు!
కానీ దురదృష్ట శశీ!
నీవు మాత్రం పదిహేను కోజుల్లోనగాని
నీ రూపాన్నంతా మార్చుకోలేవు
చాలా కాలం, చాలా ఆలస్యం,
ప్రజాదృష్టిని ఆకర్షించటంలో.

మార్కెట్లోని ముసాన్సధ్య కాంపిటీషన్‌కు నీవు
తట్టుకోలేవు జాగ్రత్తసుమా.
దివాలా తీస్తావు. నీ విచ్చోట్ల
ఖచ్చితంగా అనవసరం నిరుపయోగం కూడానూ.
శశీ! కవీశ్వరు లఖండంగా నినుతించినట్టి
నీ సుంద్రని మోమందపు త్రిసో సయితేము
మా కేమి నచ్చనేనచ్చదు.
నోరూరును మాకు, నాగరిక కన్యల
పవ్డర్ పూయబడిన ముఖా లంటే, వాటిని
మా కళ్ళుసీడకిళ్ళతో గట్టిగా పట్టి
తిండిబోతుల్లాగ తినివేస్తాము.
శశీ! ఏయినా బజారు గగనానికీ సెకూ
ఏ మాత్రం సరిపోను దాంపత్యం.
కనిపిస్తావు నీవు, స్పన్సర్సు కంపని
లేక నయిటపేసులోకీ
దారి తప్పి ప్రవేశించి
తెందరాడుచున్న పరిజేసి గ్రామస్తున్నాగ!
ముమ్మాటికీ నీ విచ్చోట్ల అనవసరం.
అనవసరం, అనవసరం యిస్సీ!
ఓ దేబిరిస్తూన్న శశీ.

○

మరీనా

పాడ నారంభించింది రేడియో;
సముద్రం ప్రక్కన సముద్రంలాగా
మనుష్యుల తోడ మూగిపోయింది 'మరీనా బీచి':—
అన్నితరగతుల మ్రజాసుప్రజ అచల వున్నది.
పలురంగు వలువల గట్టుకొని లలనలు
ప్రదర్శించు కొనుచున్నారు.
ఆహా! ఎంతెంత
ఆనందము! బంగాళాఖాతం మీదినుండి
వచ్చేగాలితో కూడా,
"ఈవినింగ్ ఇన్ ప్యారిస్."
అక్వేరియం హోటల్లోనుండి మనాలాపోసే వాసన
"గోల్డ్‌స్టేకు" పొగా "కరల్సు" శిరుగుచుంది
ఆ సముద్రతీరము నందున.

అహో! జాతికన్నియ చిక్కని నిక్కబొడుచుకొని
వచ్చుచున్నట్టి గట్టి రొమ్ము,
మగనిచే తృప్తిగననట్టి
అయ్యంగారి లలామ గీటు "హంగ్రీ" కనులు.
"క్వీన్మేరీసు"లోని కోరవాణుల
పొడి పాము కొనబడిన ముఖాలు, చూస్తూచూస్తూవుండే,
నోరూరుచుండా నాకు, లేక నా సమస్తాంగాలు
సముద్రంలోని యలల్లాగా
రుద్రనర్తన చేస్తున్నాయా ?—
"న్యూన్యూ మాడలున్ మోటారు కారులు" బారులుతీర్చి
పొడుకుక్క, నిల్చొ నున్నవి.
భళీ! ఏమిసోయగ మీ యమెరికా కార్లది!
అమెరికా స్త్రీలరకం వున్నవి
ఉబ్బుకొనివచ్చే "సెక్సు అపీలు" తో.
రాత్రి పడింది.
రగులు నలుసులుగల నల్లతాకులాగా :—
ఒకింతసేపగు సరికి
సమూహమంతా కరిగిపోయింది, మిగిలింది
సమాజములోని 'మడ్డి' మలుకు :
అన్నంముద్దకయి కక్కుర్తిపడి
శరీరాన్ని సవారికిచ్చే జవరాళ్ళు.

తొమ్మిదణాల సినిమా టిక్కటునకు
తమ బహిర్దేహము మీద
యాత్రచేయుటకు హక్కునిచ్చే
కొంద రాంగ్లో ఇండీయన్ అభాగినులు.
ఈ కార్యాల "ఛాన్సు" కోసం
ఇటూ అటు తటపటాయించుచున్న
'మర్యాదస్తు'ల మంద.
ప్రకటించుచున్నవి తరంగాలు
బిగ్గరగా తమ యసమ్మతిని.
గాలి ఏడుస్తూంది.
రగులుచున్నవి గగనములోన
భువికార్చిన కన్నీటి చుక్కల్లాగ
తారకలు.
కానీ మనుజుని మనస్సులో రేగుచున్నవి
రకరకాల కోరికలు.

4

వర్షం

మహానగరము మీద మబ్బులు

గర్జిస్తున్నది :—

దేవుని ఏరోప్లేనుల్ భువికి దిగుచున్నట్లుల— Thousands of

ఢమఢమ, దడదడ, ధరధర

శబ్దంచేస్తూ.

వర్షం పడుచున్నది పదిగంటల పగటివేళ.

ఊడతలు, ఎలుకలు, మిడతెలు చచ్చి పడియున్న

చవిటి కాల్వల నీరు పొంగీ,

మురుగుగబ్బు గల గాలివడి తోడ

చిటపట చిటపట చినుకులు పడుచున్నవి కడు

నిలచినది మనుష్యుల నడక.

అంగళ్ళందున కళ్ళకు అగపడిన వరండా లందున
వొదుక్కొనుచున్నారు తమ మస్తులు తడస్తాయని
మర్యాదస్తులుగూడ.
నీళ్ళు పారుచుండే వీధుల్లో
బస్సులు మాత్రము బుస్సని పోతున్నవి, యవి
ఇరువంకల విరజిమ్ముచు జలాంచలమును ;
పాతబడినటువంటి
బస్సుల లాగ బడబడ యనుచున్నవి నల్లమబ్బులగుంపు.
దడదడ పడుచున్నది వాన.
కాఫీ హోటల్ను లోపల కూచోని
గరం గరం గరంగా
బజ్జీ వడ మున్నగునవి తినుచున్నారు
పురవాసులు కొందరు, కొందరు
పొరుగింటి పిల్లను గూర్చి బలే
గరం గరంగా నర్మిస్తున్నారు.
మిలియను జనములు మిణుగురుబువ్వుల
కొరుకు చున్నటు లున్నది మేఘధ్వని,
బుడబుడ బడుచున్నది వాన.
విద్యార్థులంతా మనఃపూర్వకముగా
—అయవారుల్ కూడా ఎందుక్కాదు ?—

చేసిన నేడ్కోలు బలమ్మ్నచే కాబోలు
వర్ష ం పడుచున్నది పదిగంటల పగటివేళ.
అదో రసాల్మామిడి పండ్లన మ్మ్ని
ఏనాడ్దానిం జూడుము!
పయ్యంట తడసి. కండ్లకు
పండుగ జేస్తున్నవి దాని
రసాల్మామిడిపండ్లన లాంటి పాలిండ్లు.
ఇలాతల మంతా మహాసంతోషంతో
పచ్చంగా నవ్వుచున్నది.
గగనం మట్టుకు ఏడుస్తున్నది.
అయ్యో! టయి మయింది ఆఫీసునకు
పోవంగ నాకు, పోకుండిన
నా బాస్ మేఘుంలాగ
ఉరంతాడు.
కానీ ఏదీ ఓ సిగరట్టు, "హరీ అప్!"
విడిపింపనిమ్మ్ని నాల్గు క్యాపీండర్మబ్బులు,
తర్వాత ప్రారంభిస్తా అనంతమగు
అకవుంట్లతో నా యుద్ధం.

o

సీత నా సహాధ్యాయిని. సీతా నేను గలసి
నవీనమగు విశ్వనాథ సత్యనారాయణ కృత
రామాయణ మహాకావ్యమును
పఠించినాము,—

పఠన ముగిసిన తర్వాత
సీత వంకజూచి, సీత ఆలోచనలోచనాల
వంకజూచి, ప్రశ్నించా ఈలాగా!

"రామాయణాన్నంతా విన్నావు గదా.
ఆదర్శ పురుషుండనంబడు పురాణయుగం
నాటి రామయ్యతో
కవన జవగమనులమయి,

భూతకాల కాలాటవిలోకి జొచ్చుకొనిపోయి
కలిశాము గద. అతన్ని
అనుసరించి అడవికి పోయాము,
మరుగుననుండి వాలిని పరిమార్పుట జూచినాము,
తనసతిని అగ్నిపరీక్ష చేయటం చూచినాము.
ఇదంతా చూచాక,
సీతా ! నువు పురాణ యుగంనాటి
రామయ్య సతి సీతలాగా
వుండాలని వాంఛిస్తావా? చెప్మా !''
ఇటుల నేను వచించటము విని
అనింది :
''పతాభీ! పతివ్రతా శిరోమణి సీత.
భారతీయ స్త్రీమూర్తి, సీత.
అట్టి సీతగావుండే భాగ్యం
అది అందరాని అపూర్వ మహాభాగ్యం కదా!
కానీ, సీతగవుంటానికి నేను
కోరినా రామయ్య సతిగావుంటానికి మాత్రం
ఒప్పుకోను ఏమాత్రం నేను''
—''బలేమాట అన్నావు, సీత, బలే.''—
''రామయ్య సతిగానుంట కన్న
రావణుని ప్రియురాలిగావుండి

హృదయంగిల అసురుణ్ణి, అమరుణ్ణిగా
చేసివుండేదానిని నాప్రేమ బలంతో;—
అదిసరే, పతాభి! నీకేమన్నా ...
రామయ్యగా వుండాలని కోరికవుందా?''
''ఆ! ఏమ్మాటన్నావు; సీతా!
నీకు రామయ్య సతిగావుంట ఇచ్చలేకున్న
నాకు మటుకు
రామయ్యగా వుంటకు ఏలా యిష్టంవుంటుంది?
రామయ్యగావుండే దానికంటే
రావణుని గావాలని నావాంఛ.—
పది మూతులతోను, నీ పెదవులను
మృదు శరీరమును, వదనమును అదుముతాను.
ఇరవయి కళ్ల సంకెళ్లతో నిన్ను
నిరతము బందీచేస్తాను,
ఇరవయి లావు చేతుల్తో నిన్ను
నాపక్షానికి లాగుకొని
చిక్కని కవుంగిలింతలో
అయిక్యం చేసుకొంటాను నిను, నాలో, సీతా?''
సీత నా సహధర్మచారిణి
ఇప్పుడు

o

పోలీసు

చీలు దారుల్లోన నిల్చొ నున్నాడు
పోలీసు భటుడు.

ఖాకీ దిర్సం ధరించి తల మీద
కుసుంభా కుళ్ళాయి గల్గి
మహోచ్చోద్యమ్ముగా!
భరత నాట్యం బాడుచున్న
ప్రశాంత ప్రకాశముఖంబు తోడి
నటర్షి చూడామణి లాగ
కన్పిస్తున్నాడు,
డ్రయివర్లందరి కళ్ళ చేత
పూజింప బడి గవురవింప బడి!
వాడుం జూపించు నిష్కర్షయగు

తన చేతి ఓ ముద్ర చాలును
రహదారి ట్రాఫిక్కంతా నిల్చిపోవంగ
అతగాడి బహిరంగ ప్రదర్శనమ్ము
చేత స్థంభీభూతం బయిన
జగ జ్జంగమ ప్రకృతి మోస్తరు;
ఓఓ సారి తన
భ్రూవిక్షేపము చేతనే బంధ్లా
బలవంతంగా నడుపగల, మహా
సామర్థ్యం బున్న దతడికి
నటరాట్టు లాగా నతండు కూడ
మృత్యుంజయ నృత్యంబును
సల్పుచుంటాడు సతతము :—
బల్బు హారన్ల తాళాం తోడి
యిలక్ట్రిక్కు హారన్ల రాగానికిన్ని
మోటారు సయికిళ్ళ మృదంగానికిని
అనుగుణ్యంగా నర్తిస్తుంటాడు
తటాల్మని ఇటూ అటు తిరుగుచు
హస్తాల నందమ్ముగ ద్రిప్పుచు,
ఏమా యపూర్వ దృశ్యం!
మండుచున్నట్టి మాడుచున్నట్టి
మే మాస మధ్యాహ్న కాల మందేని.

బానల్తోడ పోసిసట్లుం గురిసేటి
భాద్రపద మాస వాన యండేని,
తన నిర్ణీత ప్రదేశంబు నుండి
ఓ యంగుళమ్ము గూడా జరుగడు!
ఏ ప్రచండాతి ప్రచండ ఘోరాతిఘోర
తీవ్రాతితీవ్ర తాపస్సుం
జేయుచున్నాడో నిష్ఠతోడన్?
చరాచరములన్ తాగుమారు చేయగల
మహోగ్ర సంపన్నుండగు యోగి
కాడా ఈ పోలీసు భటుడు? ఈ మహోనటుడు?
అవు సీతసికి నవరున్నది కడు
చీలు దారుల్లో నిల్పోని యున్న
పోలీసు భటుణ్ణో చాలా నేను
స్తుతిచేస్తాను. బతే గారవిస్తాను
యిాకా ముగ్గుండ నయిపోతాను కూడ
వాని భరతనాట్యంబును చూచూచ్చెడ.

ఆరోజు

గణగణ గణమని టెలిఫోను మ్రోగింది
ఉదయాన ఆరింట; నా గుండియ
లోగూడ గణగణమని
బంగారు చిరుగంటలు సంగీతము
చేసినవి:—
నారీ చర్మకర్ణాలలో శర్కరస్వరంతో
మాట్లాడగలట్టి నాకే
రిసీవరు లోహంపుటియక్ లోనన్
మాట్లాడుటకు భయమేల?
నాకింత వణకేల ఇంత అదరేల?
"హలో పరాభి లీల్ స్పీకింగ్"
"గుడ్ మార్నింగ్ డియర్లీచ్"

"ర్నింగ్ లిసన్ పతాభి ఈ రాత్రికే. నేన్
కాకినాడ పోవాల్సియున్నది
నీవ్వాచ్చి నన్ను కడసారి సిటీ
లోకిం దీసుకపోవాల తక్షణం రా"

"ఆలయిట్ లీల్".....
షేవ్ జేయ సన్నాహపడ్డా. నంతట
ప్రాచీదిశ సూర్యచక్రం రక్త వర్ణంతో
కన్పట్టింది; ప్రభాత రేజకు
నిసినల్లని చీకట్ల గడ్డంబును షేవ్
జేయన్ పడిన క్షౌరగట్టుల;
మనో అరగంటలోన న్నేను
స్టయిలిషుగ డ్రస్సుం జేసుక
గరల్స్నహోష్టల్ విజిటర్సు యామ్లోనక్
హాజరయ్యాను;—ఫ్లోరిం గదిరేలా
బాటా హాయిహీలు బూట్సులమోదక్
సవారీజేస్తూ లీల్ నచ్చింది
నాలో సమానమయిన లావుంగల్గి
దిట్టంగా జంతు వల్లుంటుంది.
అటనుండి రిక్షాదీసుక
మూర్మార్కెటువరకు పోయాము—

ఏనుంగుగున్నట్లాగున్న మే మిర్వురము
రిక్షాలో పట్టానూ?
వదుగ్గొని కూర్చున్నాము
అదేమి చిత్రమ్మొకాని లీల్ చేయి
నామీద నుంచగానే
అపూర్వంబగు మజాకలిగింది—
షాపింగ్ జేసిపూర్తి అయ్యేసరికి
సంట్రల్ స్టేషన్ చేరుక్లాక్కు
ఒకటిన్నర జూపించింది.....
బ్రాడ్వేకిబోయి భోజనంకోసం
కోమల్విలాసులోన ప్రవేశించాము:—
20 అయిటమ్సులంచి హిమాలయమంత ఘుజంచి
చిన్ని పిరమిడ్సులాగున్న బీడాల వేస్తూ
బర్రని తిరుంగుచున్న పంకాక్రింద
మత్తుతో నా హృదయమ్ము తిరుగ,
21-వ అయిటము లోపించిందని కాబోలు
నా బీడా నర్జిత అధరాలతోడన్
జహాంగీరు తీపులాంటి లీల్ అధరాలం దాకినాను
కోప్పడ్డేదు, ఇష్టపడినట్లుండింది లీల్
ఇంతలో బిల్లుండీసుక
ప్రవేశించాడు ఆయర్ఘడవ...

అటనుండి లేచినచ్చేసి, లీల్తో
మ్యాటినీషోకి పోతామా అని ప్రపోస్ జేశాను
సరేనన్నది... హేహేహే టాక్సీ!
.....లోన కూలబడ్డా...డ్రయివ్ ము రాక్సీ!!
మే మిద్దరం భానుక కూర్చున్నాము
లీల్ కచాలు నాముఖంమీద
నాట్యంచేస్తూవుంటే వాటిన్ నామూతో
లాగుచూ ఆడుచుంటిని.....
రాక్సీ ముందునిలిచింది టాక్సీ. టాక్సీకి డబ్బిచ్చి
టూ వంటూ టిక్కట్లు తీసుక పోయి
కూర్చున్నాము సగం ఆటలోనన్:—
వామహస్తాన్ని లీల్ భుజంమీదవేసి
మనోహస్తాన్ని లీల్ దేహాంతో పరిచయంజేశాను
...కాలం భాలాగ గడిచిపోయింది
హాల్లోనుండి వచ్చేసరికి ఓకళ్లోనుండి
ఓకళ్లోకి నచ్చామా అన్నట్లుండింది; మేం జూసిన
పిక్చర్ టయినోన్ పవర్ ఆక్టుజేసిన సూయేజని
గ్రహించాము వాల్పోస్టర్సుం జూచి;
అటనుండి హోట్లలునకుంబోయి సరిగ్గా
టయిముకు నచ్చాము రయిలుస్టేషన్కు—
కలకత్తామెయిల్ క్యాచ్జేయ:—

కలకత్తా బ్లాక్ హోల్లాగ క్రిక్కిరిసి
వున్నది కలకత్తామెయిలు
ట్రయిను కూతకూసింది, లీల్
కంపార్ట్ మంట్లోనుండి
సాలోచన లోచనాలతో నన్నుంజూస్తూ
వేళ్ళాడించింది, ఎముక ల్లోని
మూలికల్తో సహా వణకి పోయాన్నేను
తాళ్ళేక అమాంతంగా
కదల్తూవుండిన రయిల్లోకి పరికాను,
లీల్ మాట్లాడలేదు.
గుప్పుగుప్పుమని ధూమం విడుస్తున్నది రయిల్,
మనో పనిలేక మహోత్సాహంతో స్కాండల్ను
మాట్లాడే మద్రాస్ పబ్లిక్లాగ;
సూళ్ళూరుపేటకు పోయాక మేమిద్దరము
సకండ్ క్లాస్ కంపార్ట్మంట్లోకి
మార్చుకున్నాము—

* * *

ఆ రాత్రి యాత్ర మరవాలన్నా మరపురాదు.

వసంతం

వసంత ర్తువు వచ్చిందని నేను
విన్నానీ మ్రద్రాస్సిటీలోకి—
వీధీ వసంతం?
కోకిలా రావం బేదీ వినుబడ లేదే నాకు,
విధీ విశ్రామం లేని
బస్సు ట్రామ్ముల గోలతిప్ప;
నిజంగా వసంత కాలం వచ్చిందా?
అదో చూడుము!
కన్నుల్గిట్టు నట్టి అక్కరమ్ములతోడ
చల్లారామ్ము పాపుమ్ముంచు
"వసంత కాలంప్పు టఖండ అమ్మకా"లని
"ఖరీదుల ఘనా ఘనా," అని

"కిమ్మత్తుల నరకు," డప్పీ
వీలా అడ్వర్టయిజు చేయంబడి యుంకో!
తప్పకుండా వసంతకాలం
వచ్చి యుండాల:—
అదీగాక నేటి పత్రికలోన
ప్రచురింపబడ్డ పండితోత్తముని పద్యాలు
చదినావా బుతురాజును గూర్చి?
"తాలాశ్వత్థ హింతాల నారికేళన్యగ్రోధ
జంబీర ప్రున్నాగ పలాశరసాల చాలాది వృక్షాలు
చిగిర్చినా" యంట
నవ్వస్తున్నది నాకో పండితుడు
అమరమ్ములోని వనౌషధి వర్గాన్నంతా
—ఒక వృక్షాన్ని కూడా స్వయంగాచూచిన పాపానపోడు—
గుప్పించి విడిచినందులకు!
అదో చూడుము! స్త్రీలు
తలలందు కుప్పల్కుప్పల పూలగల్గి
చీరల్నిండా మహా వృక్షజాతులను
అద్దించుక
వికసిత లతాకుంజాల్లాగ కన్పిస్తు
మద్రాసునగరవీథుల్నికి విజంగా

వసంత: వచ్చినట్టుల
నిరూపిస్తున్నారు!
సఖా! నీ వేమాత్రం జంకకుండా స్త్రీల్
తమ వేనళ్ళలో నలంకరించుకున్న
ఆ పుష్పాల నాఘ్రాణింపుము
తప్పేమున్నది?
యిందుక్కాకున్న మరేల వాళ్లు
తమ కన్నులకు కన్పింపకుండ
ముక్కునకు చాల దూరంలో
తురుముకొన్నారు పూలను?
వసంతకాలం మద్రాసులోకిన్
వచ్చింది కాబట్టి
సాహసించి ఆఘ్రాణించుము, మిత్రా!
సాహసంలేనిదే సౌఖ్యమ్మెంతి
సులభమ్ముగా రా దీ రోజుల్లోన.
అదీగాక, స్త్రీచిత్తంకూడా సరళంగ
వుంటుందిగదా వసంతంవచ్చింది కాన.

o

9

బోగందానం

మద్రాసు నగరమ! నీ మీద బ్లూబ్లాక్
సిరాలాగపడింది రాత్రి:—
మింటు స్ట్రీటు కిటికీలలోన మినుకు మినుక్కు—
మనుచున్నవి దీపికలు కనుగీటుచున్నయ్యన్నట్లు:
అధికమగుచుంది
మనుష్యుల రాకపోక లచటికి,
సగంకాంతి సగం చీకటిగల యిండ్లలోపల
కూర్చోనున్నారు బోగంచానలు
ఫ్యాన్సీమార్కట్లోని జపాన్ సరకుల్లా, మవునంగా!
కిసన్ సిం గంగడిలో నమ్మంబడు
తీ బూందీ పొటాలంబోలు వారి చను
లూగుచున్నవి, చేతుల్లేని

తోపురంగు మ్యాట్రోక్లాతు రవికల్లోన
అలవాటు పడినట్టి ప్రాదుర్భాత్లో
నిమ్నళంగా:
ఒక యాగుళదళముగ, నల్ల-
పడీయున్నవి టాల్క్-ంపవ్వడరు వారి ముఖాల;
రక్తంలేనివారి యధశాలపయి
నంటుకోనియున్నది మాసిన హాసరేఖ:
అచటికి నస్తున్నారు అన్నివిధాల మనుష్యులమూక :—
ఈవినింగ్ హ్యాట్లక్రింద
ముడుచుకొని తామ ముఖాల నస్తున్నారు మునికాళ్ళ
జంటిల్మన్ యంటూరే వాకు:
హాష్టల్మండ్
తప్పించుక వచ్చిన విద్యార్థుల్ కూడా
వస్తున్నారు; వస్తున్నాను
దొంగలు, క్రాగుబోతులు లీడర్లు ప్లీడర్లు
పూజారులు జారులు
తమ పాపాయి డబ్బులతోడ
వలపును పర్చేస్ చేయడానికి.
ఓ బోగంచానా! నీవు
సంఘానికి వేస్టుపేపరు బాస్కటువా?
మష్టుమహాణము పడవేయబడునట్టి చిబ్బవా?

తమ రూపాయికోసం నిను.
తమ్ము ప్రేమించాలని, ప్రథమ ప్రేమలో బడ్డ
అమ్మాయిలా అమాయికంగా
ప్రవర్తించాలని కోర్తారే అందరు
తమ్ము తామే మోసపుచ్చుక.
నిన్ను గవురవిస్తున్నా నేను
నీలోనే నాకు జీవితం నిజంగా
సరిగ్గా ప్రతిఫలిస్తున్నది
ఇతర స్థలాలలోన
అంతా బూటకం అంతా నాటకం గొప్ప అబద్ధం
పూజారి యబద్ధం
పరపురుషునిజూచి తలవ్రాల్చే
పతివ్రత సతీత్వ మబద్ధం
యోగు లబద్ధం, అందరూ అబద్ధం
సర్వ మబద్ధం
కానీ నీవు మటుకు ఓబోగందానా!
ముసుగు లేని నిష్ఠుర మగు నిజానివి
నీడపడనటువంటి నిర్మలమగు నిజానివి.

O

అదో అదో అదో చూడుము
నవ్యస్త్రీ పోతూన్నది నాయగ్రోడ్డున
సిగ్గిల్లకుండా టక టక టక మంటూ
హయ్‌హీలుయాన!

ఆ స్త్రీ హస్తములోని హ్యాండు బ్యాగయ్యున్న నేనూ
ఏం బాగుండును! ఏం బాగుండును
ఆ హ్యాండు బ్యాగులోని అద్దంబయ్యున్న నేను!
అహో! రవికందున గ్రుచ్చబడి
స్వార్థవ్యయంమధ్య నూగాడుచున్న
ఆ స్త్రీవక్షము మీది
లేడీస్ పార్కర్కలంబుగానున్న నేను
నారక్తాన్నే సిరాగా పోస్తాను

నిజంగా పోస్తాను,
ప్రచండవేగాన పరుగిస్తూన్న ఈ
మద్రాసు పట్టణంపు టశాంతంలో
నీమీద కళ్లునిల్పుట
బలేహాయి, డీలకున్నకుషన్ సోఫాలమీద
కూలబడినట్లుంటును
ఓ నవ్యస్త్రీ!
బక్కచిక్కిన బిల్డింగుల అస్థిపంజరాల్లా
ఉన్నట్టి ఈ మాంబళం ష్టయిలు
బిల్డింగులమధ్య
హేరాళంబగు కమాన్లతో, డోములతో నున్న
నీ మఘుల్ ష్టయిలు దేహంపుకట్టు జూచుటనాకు
అమృతాంజనం పూసినట్లున్నది;
క్రాస్వర్డు పజిల్సులాగున్న
నీ కన్నులను సాల్వ్ జేసే మహాభాగ్యం
ఏ మానవునిదో కదా!
లిప్‌స్టిక్కుతోడన్ విరాజిల్లు నీ నోరు
నా కళ్లకు కనిమారాలో
టీపార్టీ చేసినట్లున్నది,
కానేకాదు నవ్యస్త్రీ!.....

నా వాక్స్వాతంత్రమ్ము బూర్తిగా హరించి
సూట నలభయినాల్గు న్నానోటికి
దగిలించినట్టి
బ్లడీ డిక్టేటరులాగా వుంది నీ నోరు;
నీ గుండియలాగా నున్నగా వున్న
నీ చేతుల సోయగము వర్ణింపగా నా
చేత కానేకాదు...అయినా...
గాబ్రా పుట్టించు
ఆల్జీబ్రాగణిత శాస్త్రంలోని
మహాసూత్రమును
కుండలీకరించియున్న
బిగ్ బ్రాకట్లలాగా విలసిల్లున్
నీ హస్తాలు;
నీ యాకారమంతా, నిజంగా, మహా
అందంగావున్నది; నీయందం
శాఖాహారులగు నావంటి వారికుక్కూడా
మాంసాహారంమీదికి
బుద్ధిపోనిస్తూన్నదో, నవ్య స్త్రీ!

o

కామాక్షికోక

మయిసూరు కృష్ణరాజేంద్రమిల్స్
లోనఁ తయారుకాబడిన
గోల్డుబార్డర్లుగల కామాక్షికోక
కథన్ వచిస్తున్నదీలా :—
మవుంటుగోడ్లోని స్వదేశీస్టోర్సు
లో ప్రాణంలేని ప్రతిమకు
కట్టంబడియుంటి మున్ను,
ఓనాడు పతాభి కళ్ళబడ్డా, నతగాడు
నన్నున్ ప్రజెంట్ చేశాడు
కామాక్షికి, కామాక్షి జన్మదినానన్.
డ్రస్సింగ్‌రూములోకి నన్నుం దీసుకపోయి
కామాక్షి మహోత్సాహంతో

నిల్వ్వాటద్దంముందు న్నిలంబడి
తన చీర న్విప్పివేసింది; ఏమా సవుందర్యము
నయనోత్సవముగ !—
నాగళ్ళంతా
కళ్లుంచేసుక చూశాను—
అండర్వేరు బ్లౌసుల్ మాత్రం ఆయమ
దేహాన్నంటుకోనుండినవి.
అత్యంతభాగ్యవంతమ్మగు
బరోడా నయిజాము స్వదేశీ
సంస్థానాల్లాగున; నన్నుం
ధరించి చూసి మురిసింది కామాక్షి.

అరటిపండున్ పక్కుతీసి తినేలా
బ్రింగివేశా న్నే ఆనగ్నాంగమ్మును
కానీ మహాకోపప్పడ్డాను :—
ఈ అండర్వేరు బ్లౌసుల్ దేహంలోని స్త్రాటజిక్
పాయింట్లను ఆక్రమించుక
నా వీక చ్ఛత్రాధిపత్యంబును
ప్రతిఘటిస్తున్నందులకు

* * *

జ్ఞాపకంబున్నది మరోసారి సాయింత్రం ఏడు
గంటలప్పుడు నన్నుం ధరించి, నామిస్ట్రసు,

మిసస్ మ్యాథ్యూసు పార్టీకి
పతాభిన్ సహచరించి పోయింది!...
అచ్చోట స్త్రీ నేత్రాలన్నీ
నావంకే బిగింపబడి యుండినవి;
అప్పార్టీయందున
పతాభీ కామాక్షీ గలసి భాల్డ్యాన్సును
చేయసాగారు; సుడిగాలిలా, తి
రుగ సాగారు, సగం కౌగిలిలోన
వారిర్వ్వారు :—ఆలా పరిభ్రమించుచు
మహానిపుణంగా
పతాభి కామాక్షీని గార్డన్‌లోకి
లాక్కోపోయాడు :—అచ్చోట
మహాబ్రయిటుగా మూన్‌లయిటు
కాయుచున్నది:
"యిల స్త్రీకు దీపాలకుమ్మలే ఈ
మూన్లయిటుకూడా స్వీచ్చుండిన
వింబాగుండు"నని యన్నాడు పతాభి.
"శశియంటే మహా మంట నాకూడా"
అని కామాక్షీ పల్కింది.
"సూర్యున్నుండి కాంతిం దీసుకొనే
ఒరిజినాలిటీ లేని ఉత్త డన్నీశశి.

జిలేబీలాగా ఈ చంద్రచక్రాన్ని
మ్రింగివేయాలనిపిస్తున్నది పతాభీ!''
''నీకు నిజంగా మూన్ కావాలనా?
నే దీసుకవచ్చి యిస్తా''నని యతడన్నాడు.
''ఏలాగున పతాభి?''
''ఇదో కామాక్షీ! ఇలా తిరుగుము
జాబిల్లితట్టుకు నీ ముఖచంద్రు దిప్పి
ఓరగా పయికెత్తుము;
నీ కళ్ళు మూసివేసుక నత్కంఠముగ
చంద్రాగమనమ్ము నిరీక్షింప'' మని
బలే చలాకీగా, పతాభి
తనమోము న్వంచి కామాక్షి
నోటిన్ నాజూకుగ ముద్దిడినాడు;
ఆయమదేహాన్ని
పరిష్వంగగ్రస్తము చేశాడుకూడ.
వారిద్దరి దేహాల రాపిడిలోన
నగ్నిపోతానని భయం
పుట్టినదినాకు.
ఇంతలో హాల్లోనుండి ''పతాభి'' అని
మిసస్ మ్యాథ్యూసు కంఠము

వినంబడినది కర్ణకఠోరమ్ముగ
ఛీ.....ఛీ.....ఛీ.....ఛీ
తర్వాత కొంతకాలము—వేమి
దాపురించినదో గాని

నన్నుం గట్టినప్పుడంతా పూర్వంపు
విన్నాణము లేక అజాగ్రత్తగ
కట్టేది; కామాక్షి దేహమ్ము పొయ్యిలా
బలే కాకకాసేది; గుండియ
దడదడ కొట్టేది
ఊపిరితిత్తుల్ కొలిమితిత్తుల్లాగున
పవనంపుటుడుకుటలల్ పంపేవి:

మధ్యమధ్య ''పఠాభీ పఠాభీ'' అని పల్క-
నిట్టూర్చేది: రాల్చేది
కన్నీటి చుక్కల్గూడ నామోద.
నా యజమాన్రాలి కష్టంబూచి
నాకు బలే కష్టం వేసేది
ఓదార్చాలని బుద్ధిపుట్టేది
కానీ ప్రాణంలేని నేను ఏంజేస్తాను !

ప్రాణంబుండి యుండినాగూడ
కామాక్షీ తనూ స్పర్శచేతన్

ప్రాణంబుల బాసియుండేదానిని
గాబోలును.....
ఆనాడు నాకీనాటికిగూడ
నిన్నలాగున
జ్ఞాపకంబున్నది ;—
మహోఖులాసాగా స్సాయింత్రం
పదిగంటలప్పుడు నన్నుం ధరించినది
అత్యంతమ్మగు నేప్పుతోడ ;
ఏమాయవృష్టమునాది !
నిశ్వేదకు బంగారులిబ్బుల్
గన్పించినట్టుల !
కామాక్షి, అండ్వేరుగాని బ్లౌసుంగాని
ధరింపకుండా, నామీది దయచేత
తన తనూసర్వసామ్రాజ్యంబును
నా కిచ్చివేసింది ; అంతట
శ్రోణీ వక్షఃపీఠభూములు
డయిరక్టుగానే ఆక్రమించి
పులకరించిపోయాను, ప్రాణం
లేనిదాన్నయినా గూడ నేను,
"కోటి" సుగంధాలను పూసి ఘుమ
ఘుమాళిస్తూండగ, పడకటింటన్

వేచియుండినది పతాభిరాకకు.....
అతగాడు వచ్చా డామీద
అరగంటకాలం సరససల్లాపాల
తో బుచ్చారు.
అమాంతంగా నంత
కామాట్నికి నన్నున్ ప్రజంట్ చేసిన
హస్తాలే నన్ను లాగేశాయి
కామాట్నినుండి, కామాట్నిని
అనాచ్ఛాదిత జేస్తూ.....
.....నన్ లాగిన విసరునకు
దీపంవత్తిగూడా ఆరిపోయింది.....

o

ఫిడేలురాగం

ఫిడేలురాగమ్ ఫిడేలురాగమ్
ఫిడేలురాగమ్ములు
వినూతన పదప్రేమికులు, మహాకాముకులు ;
అన్యోన్యమగు దంపతులుకూడ ;—
ఫిడేలన్నది, "మయ్యా రాగ్రా!
మీవారన్దరు సనాతనాచార్యుల్
ముఖమ్మిరిచి, ఇన్గ్లీష్షానిని
నన్ను జ్నేపట్టవద్దని
గద్దిన్చినాకూడ నీవు
మహాసాహసన్తో, రుమాన్టిక్గా
మ్మయాచేజ్జేసుకొన్నావుగదా! స్వీట్హార్ట్!"
రాగమ్ అనినాడు

"థ్యాంక్స్ టు పతాభి
నా కతడు ధ్రువ్నా
సహాయ్యమ్ జేయపట్టి మనకు
వివాహమయిన్ది డార్లిన్గ్!"
ఫిడేలు రాగమ్ములు ఆవక్శమగు జమ్పతులు
తటాల్మని కలకన్ఠమున, ఫిడీలీలా
ప్రశ్నిన్చినది, "రాగాడియర్నన్ను
నిజ్నా ప్రేమిస్తావా నీవు?
ఏమ్ మాటన్టున్నావు ఫిడేలీ జీవితేశ్వరీ!
నా జన్మ నీలో లీనమయిపోయిన్ది.
సన్ఘమ్ నక్వినాగూడ
నిన్ను చేపట్టినన్దుక్నాకు, వచిమ్పరాని
సవుఖ్యమ్." ఫిడీలు చిత్తతన్త్రులు
ఆనందంతో మ్మోగినవి.
రాగమ్ అంత ఫిడీలీని గాఢమ్గా
కవ్గిలించాడు; తర్వాత వారి
దేహాలు న్నేకమయినాయి సరళశయ్యన్.
అపూర్వమ్బగు అన్దంబగు సన్తానమ్ వారికి
జనిన్చిన్ది అసన్ఖ్యాకముగ :—వారన్తా
పతాభిని గని "తాతా తాతా" అనేవారు.



తిక్కవరపు పట్టాభిరామరెడ్డి

20-బి, సెంట్ మార్క్స్ రోడ్డు,

బెంగుళూరు - 1.

○

—1919 ఫిబ్రవరి 19 న నెల్లూరులో జననం (తండ్రి: తిక్కవరపు రామరెడ్డి, తల్లి: స్వర్గీయ సుదర్శనమ్మ).

—చదువుసంధ్యలు: నెల్లూరు వి. ఆర్. హైస్కూల్లు (1933 దాకా); మదరాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఇంటర్మీడియెట్ (1933-35); శాంతినికేతన్‌లో బి. ఏ.—లెక్కలు, ఇంగ్లీషు, ఆర్థికశాస్త్రం—గురుదేవ్ ఠాకూర్ విద్యార్థి (1935-37); కలకత్తా విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. ఒక ఏడాది (1937-38); న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎం. ఏ.—ఇంగ్లీషు సారస్వతం (1940-43). మ్యూజియం ఆఫ్ మాడరన్ ఆర్ట్‌లో 'కోర్స్ ఇన్ మోషన్‌పిక్చర్ అప్రీసియేషన్'. అమెరికాలో ఉండగా, దాని మిత్రరాజ్యమైన బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఇండియా స్వాతంత్ర్యపోరాటం సల్పుతున్నందున, నిర్బంధసైనికవిధానాన్ని తిరస్కరించారు.

—శ్రీమతి స్నేహలత పావెల్ ని (తల్లి బెంగాలీ, తండ్రి తమిళుడు) వివాహం చేసుకొన్నారు. ఇద్దరు సంతానం, అమ్మాయి నందన ఇషబిలియా, అబ్బాయి కోనార్క్ మనోహర్.

—ముద్రిత రచనలు: 20 వ ఏట, 'ఫిడేలు రాగాల డజన్' (1939), నీలగిరి నీలిమలు (1950). అముద్రితాలు: కయిత నా దయిత, పతాభి పన్‌చాంగం.

—సొంతంగా మొదటిసారి దర్శకత్వం వహించి నిర్మించిన కన్నడ సినిమా 'సంస్కార' 1970 లో ఉత్తమచిత్రంగా రాష్ట్రపతి స్వర్ణపతకం (ఫాల్కే అవార్డు), లొకార్నో చలనచిత్రోత్సవంలో కంచుపతకం, మన్‌హైమ్ చలన చిత్రోత్సవంలో కేతలిక్, ప్రొటెస్టెంట్ జ్యూరీ అవార్డులు గెల్చుకొన్న చిత్రం.

—సోషలిస్టు నాయకుడు స్వర్గీయ డాక్టర్ రామమనోహర్ లోహియా సన్నిహిత అనుచరులు. హాబీ: గణితశాస్త్రం.

Check List

Book Number	AADOID259	Date	22-10-21
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	VIII, 45		
Missing Pages	No		
Prepared By	Sreesha	Cutting By	Amrutha
Scanned By	Sreesha	Pages	89